ప్రజాశక్తి
ఆదివారం 21 జనవరి 2024 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

అభ్యర్థుల ఎంపిక

కొలిక్కి వచ్చినట్టేనా.?

పర్చూరులో వైసిపి, చీరాలలో టిడిపి

టిక్కెట్ల ఖరారుపైనే సందిగ్ధం

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రధాన రాజకీయ పార్టీల అధిష్టానాలు తమ అభ్యర్థుల ఎంపికను గతంలో కంటే కొంచెం ముందుగానే ఖరారు చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఈ మేరకు బాపట్ల జిల్లాలో వైసిపి, టిడిపిలు తమ పార్టీ తరపున ఎవరు పోటీ చేయనున్నారనే విషయమై స్పష్టతనిస్తున్నారు. జిల్లాలోని అద్దంకి, పర్చూరు, రేపల్లె నియోజక వర్గాల నుంచి ప్రస్తుత ఎమ్మెల్యేలు గొట్టిపాటి రవికుమార్, ఏలూరి సాంబశివరావు, అనగాని సత్యప్రసాద్ తిరిగి టిడిపి తరపున అదే స్థానాల నుంచి పోటీ చేయనున్నట్లు పార్టీ అధినేత చంద్రబాబు గతంలోనే 3లో

జనార్థన్‌ను గజమాలతో సత్కరిస్తున్న అభిమానులు

అట్టహాసంగా 'దామచర్ల' జన్మదిన వేడుకలు

8లో

రహదారులు దిగ్బంధం

- అంగన్‌వాడీల సమ్మెపై ప్రభుత్వం స్పందించకపోవటం శోచనీయం
- కేంద్ర కార్మిక, కర్షక సంఘాల విమర్శ
- నేతలను అరెస్టు చేసిన పోలీసులు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

అంగన్‌వాడీల సమ్మెకు మద్దతుగా, రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిరసనగా కార్మిక, కర్షక, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో శనివారం రాస్తారోకో నిర్వహించారు. ఒంగోలులో ఆర్టీసీ బస్టాండ్, సాగర్ లాడ్జి సెంటర్ వద్ద చేపట్టిన రాస్తారోకోతో ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి. కార్యక్రమానికి షేక్ హుస్సేన్, సిహెచ్ రాం బాబు, యస్‌కె.రావు, కె.అంజయ్య, రమేష్, యస్‌కె.రవూఫ్, అత్తింటి శ్రీనివాసులు, జి.రమేష్, విజయ నాయకత్వం వహించారు. సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు మాట్లాడుతూ అంగన్‌వాడీలు 40 రోజులుగా సమ్మె చేస్తున్నా స్పందించకపోవటం శోచనీయమన్నారు. సమ్మెను ఆపటానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక రకాల ప్రయత్నాలు చేస్తున్నా మొక్కవోని దీక్షతో లక్షా ఆరు వేల మంది అంగన్వాడీలు సమ్మె చేయటం రాష్ట్రంలోని ఉద్యోగ కార్మిక కర్షకులు అందరికీ స్ఫూర్తి దాయకమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే నాయకత్వాన్ని చర్చలకు పిలిచి వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు, ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి, ఏఐటియుసి సీనియర్ నాయకులు పివిఆర్ చౌదరి, ఏఐఎఫ్ యు(న్యూ) జిల్లా కార్యదర్శి ఎంఎస్ సాయి, సిఐటియు జిల్లా కార్యదర్శి 3లో

గంటెనపల్లి శ్రీనివాసులును అరెస్టు చేస్తున్న పోలీసులు

ఒంగోలులో రాస్తారోకో చేస్తున్న నాయకులు

మార్టూరులో పోలీసుల ముందే అంగన్‌వాడీలను దుర్భాషలాడుతున్న ఇద్దరు వ్యక్తులు

సామాజిక తనిఖీపై సమావేశం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం మండలంలో 2022-23 ఆర్థిక సంవత్సరంలో జరిగిన ఉపాధి హామీ పనులు, పంచాయతీ రాజ్ శాఖ, ఫారెస్ట్, గ్రామీణ నీటి పారుదల శాఖ, నాడు-నేడు పనులకు సామాజిక తనిఖీ జరగనుంది. ఈ సామాజిక తనిఖీలో భాగంగా శనివారం యర్రగొండపాలెంలోని మండల పరిషత్ సమావేశపు భవనంలో సామాజిక తనిఖీ సిబ్బందికి, ఉపాధి హామీ సిబ్బందికి, ఇతర శాఖల సిబ్బందికి మధ్య సమన్వయ సమావేశం జరిగింది. జిల్లా అదనపు విజిలెన్స్ అధికారి వెంకటస్వామి, ఎంపీడీవో వైవి నాగేశ్వరప్రసాద్, ఎస్ఆర్‌పి సుబ్బారావు, ఏపీఓ శైలజ, ఐటీడీఏ ఏపీవో నాగేశ్వరరావు, ఉపాధి హామీ సిబ్బంది, సోషల్ ఆడిట్ సిబ్బంది పాల్గొన్నారు.

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

హెచ్ఎంఓపి 47/2020

బిట్వీన్:
నల్లపు వెంకట ధనలక్ష్మి .... పిటీషనర్
వర్సెస్
నల్లపు రవీంద్రారెడ్డి .... రెస్పాండెంట్

టు,
నల్లపు రవీంద్రారెడ్డి
తండ్రి: రమణారెడ్డి
పుట్టూరివారిపల్లి గ్రామం
కొనకనమిట్ల మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు హెచ్ఎంఓపి 47/2020లో రెస్పాండెంట్‌కు నోటీసులు ముట్టని కారణంగా రెస్పాండెంట్ కోర్టులో హాజరు అగుటకు గానూ పై కోర్టులో తేదీ: 23-01-2024 వాయిదా వేసినారు. కనుక సదరు హెచ్ఎంఓపి 47/2020లో రెస్పాండెంట్ తేదీ: 23-01-2024 ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో స్వయుగా కానీ వకీలు ద్వారా కానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల పై కోర్టు వారు నీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: 23-01-2024 **ఇట్లు**
గాయం లక్ష్మికుమార్‌రెడ్డి
అడ్వకేట్, మార్కాపురం.

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఇ.పి. 7/2021
ఇన్
ఓ.ఎస్. 17/2014

బండి సత్యనారాయణ .... డిహెచ్ఆర్
వర్సెస్
వేశపోగు ప్రభాకరరావు చనిపోయినందున వారసులు 1) వేశపోగు ప్రభావతి మరియు ఇతరులు.. జెడిఆర్స్

టు,

జెడిఆర్-2
వేశపోగు స్వప్న, భర్త: కావూరి సునీల్‌బాబు
తండ్రి: లేట్ ప్రభాకర్

జెడిఆర్-3
వేశపోగు స్వాతి, భర్త: జడ్డా కిరణ్
తండ్రి: లేట్ ప్రభాకర్, గవర్నమెంట్ హాస్పటల్, మార్కాపురం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు ఇ.పి. 7/2021 నందు జెడిఆర్‌లు అయిన 2 మరియు 3 మీకు ఆర్డర్ 21 రూల్ 22 సి.పి.సి. నోటీసులు ఎన్ని పర్యాయములు పంపిననూ అందుట లేదు. కావున కోర్టు వారు పేపరు ప్రకటనకు ఆర్డర్ వేసి తేదీ: 30-01-2024కు వాయిదా వేసియున్నారు. సదరు ఇ.పి.లో జెడిఆర్‌లు 2 మరియు 3 తేదీ: 30-01-2024 ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో స్వయముగా కానీ లేదా వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలయును. లేని యెడల పై కోర్టు వారు మీ పరోక్షమందు విమర్శ చేసి తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: 30-01-2024 **ఇట్లు**
మార్కాపురం **ఇ.శారద**
అడ్వకేట్, మార్కాపురం.

ఒంగోలు అడిషినల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్.18/2017

1.నడిపినేని కీర్తనా చౌదరి
2.నడిపినేని శ్రీ బ్రాహ్మిణి చౌదరి
మైనర్లు అయినందున గార్డియన్ తల్లి, నడిపినేని తులసిలత ...వాదులు
వర్సెస్
1.నడిపినేని గంగాధర్, మరియు వగైరాలు ...ప్రతివాదులు

దావా సమను

To,
4వ ప్రతివాది : నడిపినేని శ్రీ గౌరి, తండ్రి వెంకటేశ్వర్లు, హిందువు, వయస్సు 30 సం॥లు,
నివాసం : చిలకపాడు గ్రామం, సంతనూతలపాడు మండలం, ప్రకాశం జిల్లా.

పై తెలిపిన కోర్టువారి ఎదుటపై తెలిపిన వాదులు, పై తెలిపిన నంబరు దావాను ఈ దావా షెడ్యూలు దాఖలా ఆస్థులను భాగపంపిణీ కోరుచూ మీపై దావా దాఖలు చేయగా, మీ నోటీసు నిమిత్తం పై తెలిపిన కోర్టు వారి ఎదుట తేది 30-01-2024కి వాయిదా అయివున్నది. ఇందు విషయమై మీకు ఎలాంటి ఆక్షేపణలున్ననూ పై తెలిపిన కోర్టు వారి ఎదుట తేది : 30-01-2024న ఉదయం 10:30 గంటలకు హాజరుపడి మనవి చేసుకొనవలయును, లేని యెడల మీ పరోక్షమందు ఈ దావాను తీర్మానించెదరు అని తెలుపడమైనది.

షెడ్యూలు

ఐటమ్ నం.1 :- ప్రకాశం జిల్లా, సంతనూతలపాడు సబ్ రిజిష్ట్రీ, సంతనూతలపాడు మండలం, చిలకపాడు గ్రామం, సర్వే నెం.213/1లో య.0-93 సెంట్లు మరియు సర్వే నెం.213/1లో య.4-00 సెంట్లు, వెరశి మొత్తం య.4-93 సెంట్లుకు హద్దులు :
ఉత్తరం : పొలిమెర దక్షిణం : నెల్లూరి సుబ్బరత్తమ్మ మరియు నూతలపాటి గోవిందయ్య,వగైరాల
పడమర : నూతలపాటి సుబ్రమణ్యం, వగైరాలు తూర్పు : చింతల రత్తమ్మ భూమి

ఐటమ్ నం.2 :- ప్రకాశం జిల్లా, సంతనూతలపాడు సబ్ రిజిష్ట్రీ, సంతనూతలపాడు మండలం, చిలకపాడు గ్రామం, సర్వే నెం.59/3లో య.0-75 సెంట్లు మరియు సర్వే నెం.59/6లో య.0-02 సెంట్లు, వెరశి మొత్తం య.0-77 సెంట్లుకు హద్దులు :
ఉత్తరం : చిలకపాటి నాంచార్యులు **దక్షిణం** : రావిపాటి సుబ్బారావు
పడమర : మన్నం వెంకట సుబ్బయ్య **తూర్పు** : రోడ్డు

ఐటమ్ నం.3 :- ప్రకాశం జిల్లా, సంతనూతలపాడు సబ్ రిజిష్ట్రీ, సంతనూతలపాడు మండలం, చిలకపాడు గ్రామం, సర్వే నెం.206/1లో య.1-48 సెంట్లుకు హద్దులు :
ఉత్తరం : బొడ్డు కోటేశ్వరరావు, **దక్షిణం** : పాటిబండ్ల శ్రీను
పడమర : సూదనగుంట రాములు భూమి, **తూర్పు** : పాతూరి సుబ్బారావు భూమి

ఐటమ్ నం.4 :- ప్రకాశం జిల్లా, సంతనూతలపాడు సబ్ రిజిష్ట్రీ, సంతనూతలపాడు మండలం, చిలకపాడు గ్రామం, సర్వే నెం.153/1ఎ లో య.2-03 సెంట్లుకు హద్దులు :
ఉత్తరం : బొల్లినేని సీతారామయ్య భూమి, **దక్షిణం** : కొంకా వెంకట సుబ్బయ్య భూమి
తూర్పు : పిన్నిక వెంకట సుబ్బయ్య భూమి, **పడమర** : యన్.యస్.పి. కెనాల్

ఐటమ్ నం.5 :- ప్రకాశం జిల్లా, సంతనూతలపాడు సబ్ రిజిష్ట్రీ, సంతనూతలపాడు మండలం, చిలకపాడు గ్రామం, సర్వే నెం.153/1సి లో య.0-13 సెంట్లుకు హద్దులు :
ఉత్తరం : వడ్డెళ్ళ కొండయ్య, **దక్షిణం** : కొంకా వెంకట సుబ్బయ్య భూమి
తూర్పు : యన్.యస్.పి. కెనాల్, **పడమర** : పాటిబండ్ల శ్రీను

ఐటమ్ నం.6 :- ప్రకాశం జిల్లా, సంతనూతలపాడు సబ్ రిజిష్ట్రీ, సంతనూతలపాడు మండలం, చిలకపాడు గ్రామం, సర్వే నెం.164/20 లో య.0-52 సెంట్లుకు హద్దులు :
ఉత్తరం : బొల్లినేని సీతారామయ్య భూమి, **దక్షిణం** : దారి
తూర్పు : దారి, **పడమర** : బొల్లినేని తిరుపతి స్వామి

ఐటమ్ నం.7 :- ప్రకాశం జిల్లా, సంతనూతలపాడు సబ్ రిజిష్ట్రీ, సంతనూతలపాడు మండలం, చిలకపాడు గ్రామం, సర్వే నెం.60 లో య.0-08 సెంట్లుకు హద్దులు :
ఉత్తరం : బొల్లినేని క్రిష్ణయ్య భూమి, **దక్షిణం** : వాగు
తూర్పు : బొల్లినేని క్రిష్ణయ్య భూమి, **పడమర** : రోడ్డు

ఐటమ్ నం.8 :- ప్రకాశం జిల్లా, సంతనూతలపాడు సబ్ రిజిష్ట్రీ, సంతనూతలపాడు మండలం, చిలకపాడు గ్రామం, సర్వే నెం.26/1 లో య.0-30 సెంట్లు షెడ్డు మరియు ఖాళీ షెడ్డుకు హద్దులు :
ఉత్తరం : బొల్లినేని పాపారావు, **దక్షిణం** : బొల్లినేని వెంకట సుబ్బయ్య
తూర్పు : రోడ్డు, **పడమర** : బొల్లినేని తిరుపతి స్వామి

ఐటమ్ నం.9 :- ప్రకాశం జిల్లా, సంతనూతలపాడు సబ్ రిజిష్ట్రీ, సంతనూతలపాడు మండలం, చిలకపాడు గ్రామం, సర్వే నెం.42/15 లో య.0-16 సెంట్లుకు హద్దులు :
ఉత్తరం :బొల్లినేని వెంకటేశ్వర్లు, వగైరాలు, **దక్షిణం** : బొల్లినేని వీరరాఘవులు
తూర్పు :బొల్లినేని వెంకట సుబ్బయ్య, **పడమర:** వడ్డెళ్ళ వెంకటేశ్వర్లు

ఐటమ్ నం.10 :- ప్రకాశం జిల్లా, సంతనూతలపాడు సబ్ రిజిష్ట్రీ, సంతనూతలపాడు మండలం, చిలకపాడు గ్రామం, సర్వే నెం.260/2 లో య.0-71 సెంట్లుకు హద్దులు :
ఉత్తరం : కఠారి శేషారావు, **దక్షిణం** : పాటిబండ్ల శ్రీనివాసరావు
తూర్పు : నల్లవాగు, **పడమర** : మద్దినేని రవణమ్మ

ఐటమ్ నం.11 :- ప్రకాశం జిల్లా, సంతనూతలపాడు సబ్ రిజిష్ట్రీ, సంతనూతలపాడు మండలం, చిలకపాడు గ్రామం, సర్వే నెం.175/4సి లో య.0-50 సెంట్లుకు హద్దులు :
ఉత్తరం : యన్.యస్.పి. కెనాల్, **దక్షిణం** : దుగ్గినేని వెంకటస్వామి, వగైరా
తూర్పు : డొంక, **పడమర** : బాలినేని వెంకయ్య

ఐటమ్ నం.12 :- ప్రకాశం జిల్లా, సంతనూతలపాడు సబ్ రిజిష్ట్రీ, సంతనూతలపాడు మండలం, చిలకపాడు గ్రామం, సర్వే నెం.170/1సి లో య.1-01 సెంట్లుకు హద్దులు :
ఉత్తరం : బొల్లినేని కాంతయ్య, **దక్షిణం** : బొల్లినేని వెంకటేశ్వర్లు
తూర్పు : కుంచాల వెంకటేశ్వర్లు, **పడమర** : కొణికి కోటయ్య

ఐటమ్ నం.13 :- ప్రకాశం జిల్లా, సంతనూతలపాడు సబ్ రిజిష్ట్రీ, సంతనూతలపాడు మండలం, చిలకపాడు గ్రామం, సర్వే నెం.175/1 లో య.1-76 సెంట్లుకు హద్దులు :
ఉత్తరం : గుట్లపల్లి శేషయ్య, వగైరాలు, **దక్షిణం** : బొల్లినేని వెంకటేశ్వర్లు
తూర్పు : పాటిబండ్ల శ్రీనివాసులు, **పడమర** : బొడ్డు వెంకటేశ్వర్లు, వగైరాలు

ఐటమ్ నం.14 :- ప్రకాశం జిల్లా, సంతనూతలపాడు సబ్ రిజిష్ట్రీ, సంతనూతలపాడు మండలం, చిలకపాడు గ్రామం, సర్వే నెం.260/4 లో య.0-65 సెంట్లుకు హద్దులు :
ఉత్తరం : పాటిబండ్ల శ్రీనివాసరావు, **దక్షిణం** : పరిటాల వెంకట సుబ్బమ్మ
తూర్పు : పరిటాల వెంకట సుబ్బమ్మ, **పడమర** : నల్లవాగు

ఐటమ్ నం.15 :- ప్రకాశం జిల్లా, సంతనూతలపాడు సబ్ రిజిష్ట్రీ, సంతనూతలపాడు మండలం, చిలకపాడు గ్రామం, సర్వే నెం.284/2 లో య.0-73 సెంట్లుకు హద్దులు :
ఉత్తరం : పాటిబండ్ల శ్రీనివాసరావు, **దక్షిణం** : పరిటాల వెంకట సుబ్బమ్మ
తూర్పు : నల్లవాగు, **పడమర** : బెజవాడ వెంకటేశ్వర్లు, వగైరా

ఐటమ్ నం.16 :- ప్రకాశం జిల్లా, సంతనూతలపాడు సబ్ రిజిష్ట్రీ, సంతనూతలపాడు మండలం, చిలకపాడు గ్రామం, సర్వే నెం.175/4ఎ లో య.0-64 సెంట్లుకు హద్దులు :
ఉత్తరం : పాటిబండ్ల శ్రీనివాసరావు, **దక్షిణం** : పంటకాలువ
తూర్పు : డొంక, **పడమర** : బొల్లినేని వెంకటేశ్వర్లు

ఐటమ్ నం.17 :- ప్రకాశం జిల్లా, అమ్మనబ్రోలు సబ్ రిజిష్ట్రీ, నాగులుప్పలపాడు మండలం, కనుపర్తి శివారు, వినోదరాయునిపాలెం గ్రామం, సర్వే నెం.355 లో య.1-20 సెంట్లుకు హద్దులు:
ఉత్తరం : నడిపినేని సీతారామయ్య, **దక్షిణం** : అవనిగంటి నాగయ్య
తూర్పు : పత్తిపాటి వెంకటేశ్వర్లు, **పడమర** : పత్తిపాటి కోటయ్య

ఐటమ్ నం.18 :- 1.ప్రకాశం జిల్లా, సంతనూతలపాడు సబ్ రిజిష్ట్రీ, సంతనూతలపాడు మండలం, చిలకపాడు గ్రామంలో గల టుబాకో బ్యారన్, విస్తీర్ణం య.0-10 సెంట్లు, టి.బి.నెం. జి.ఆర్.నెం : 20-018-425, టి.బి. బ్యారన్ నెం : 20-018-027కు హద్దులు:
తూర్పు : రోడ్డు, **పడమర** : బొలినేని తిరుపతయ్య
ఉత్తరం : బొలినేని వెంకట సుబ్బయ్య, **దక్షిణం** : యూనియన్ బ్యాంక్
2.ప్రకాశం జిల్లా, సంతనూతలపాడు సబ్ రిజిష్ట్రీ, సంతనూతలపాడు మండలం, చిలకపాడు గ్రామంలో గల టుబాకో బ్యారన్, విస్తీర్ణం య.0-10 సెంట్లు, టి.బి.నెం. జి.ఆర్.నెం : 20-018-158, టి.బి. బ్యారన్ నెం : 20-018-028కు హద్దులు:
తూర్పు : రోడ్డు, **పడమర** : బొలినేని తిరుపతయ్య
ఉత్తరం : బొలినేని లక్ష్మయ్య, **దక్షిణం** : రోడ్డు

// కోర్టువారి ఉత్తర్వులతో //

ఒంగోలు **కరణం వాసుదేవరావు**
తేది : **20-01-2024** **వాదుల తరపు న్యాయవాది, ఒంగోలు**

ఒంగోలు అడిషినల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ.నం.63/2017, ఓ.ఎస్.18/2017

1.నడిపినేని కీర్తనా చౌదరి
2.నడిపినేని శ్రీ బ్రాహ్మిణి చౌదరి
మైనర్లు అయినందున గార్డియన్ తల్లి,నడిపినేని తులసి లత ....పిటీషనర్లు/వాదులు
వర్సెస్
1.నడిపినేని గంగాధర్, మరియు వగైరాలు ...రెస్పాండెంట్లు/ప్రతివాదులు

ఐ.ఎ. నోటీసు

To,
4వ రెస్పాండెంట్ / 4వప్రతివాది : నడిపినేని శ్రీ గౌరి, తండ్రి వెంకటేశ్వర్లు,హిందువు, వయస్సు 30 సం॥లు,
నివాసం : చిలకపాడు గ్రామం, సంతనూతలపాడు మండలం, ప్రకాశం జిల్లా.

పై తెలిపిన కోర్టువారి ఎదుట పై తెలిపిన పిటీషనర్లు / వాదులు, పై తెలిపిన నంబరు పిటీషన్‌ను ఈ పిటీషన్ షెడ్యూలు దాఖలా ఆస్థులను రెస్పాండెంట్లు / ప్రతివాదులు ఎవ్వరికిన్నీ అమ్మకము గానీ, తనఖాలు పెట్టుట గానీ, చేయకుండా ఇంజక్షన్ ఉత్తర్వులు దయచేయించమని కోరుచూ పై కోర్టువారి ఎదుట పై పిటీషన్‌ను దాఖలు చేయగా, మీ నోటీసు నిమిత్తం పై తెలిపిన కోర్టు వారి ఎదుట తేది 30-01-2024కి వాయిదా అయివున్నది.ఇందు విషయమై మీకు ఎలాంటి ఆక్షేపణలున్ననూ పై తెలిపిన కోర్టు వారి ఎదుట తేది 30-01-2024న ఉదయం 10:30 గంటలకు హాజరుపడి మనవి చేసుకొనవలయును, లేని యెడల మీ పరోక్షమందు ఈ పిటీషన్‌ను తీర్మానించెదరు అని తెలుపడమైనది.

షెడ్యూలు

ఐటమ్ నం.1 :- ప్రకాశం జిల్లా, సంతనూతలపాడు సబ్ రిజిష్ట్రీ, సంతనూతలపాడు మండలం, చిలకపాడు గ్రామం, సర్వే నెం.213/1లో య.0-93 సెంట్లు మరియు సర్వే నెం.213/1లో య.4-00 సెంట్లు, వెరశి మొత్తం య.4-93 సెంట్లుకు హద్దులు :
ఉత్తరం : పొలిమెర **దక్షిణం**: నెల్లూరి సుబ్బరత్తమ్మ మరియు నూతలపాటి గోవిందయ్య,వగైరాల
పడమర : నూతలపాటి సుబ్రమణ్యం, వగైరాలు **తూర్పు** : చింతల రత్తమ్మ భూమి

ఐటమ్ నం.2 :- ప్రకాశం జిల్లా, సంతనూతలపాడు సబ్ రిజిష్ట్రీ, సంతనూతలపాడు మండలం, చిలకపాడు గ్రామం, సర్వే నెం.59/3లో య.0-75 సెంట్లు మరియు సర్వే నెం.59/6లో య.0-02 సెంట్లు, వెరశి మొత్తం య.0-77 సెంట్లుకు హద్దులు :
ఉత్తరం : చిలకపాటి నాంచార్యులు **దక్షిణం** : రావిపాటి సుబ్బారావు
పడమర : మన్నం వెంకట సుబ్బయ్య **తూర్పు** : రోడ్డు

ఐటమ్ నం.3 :- ప్రకాశం జిల్లా, సంతనూతలపాడు సబ్ రిజిష్ట్రీ, సంతనూతలపాడు మండలం, చిలకపాడు గ్రామం, సర్వే నెం.206/1లో య.1-48 సెంట్లుకు హద్దులు :
ఉత్తరం : బొడ్డు కోటేశ్వరరావు, **దక్షిణం** : పాటిబండ్ల శ్రీను
పడమర : సూదనగుంట రాములు భూమి, **తూర్పు** : పాతూరి సుబ్బారావు భూమి

ఐటమ్ నం.4 :- ప్రకాశం జిల్లా, సంతనూతలపాడు సబ్ రిజిష్ట్రీ, సంతనూతలపాడు మండలం, చిలకపాడు గ్రామం, సర్వే నెం.153/1ఎ లో య.2-03 సెంట్లుకు హద్దులు :
ఉత్తరం : బొల్లినేని సీతారామయ్య భూమి, **దక్షిణం** : కొంకా వెంకట సుబ్బయ్య భూమి
తూర్పు : పిన్నిక వెంకట సుబ్బయ్య భూమి, **పడమర** : యన్.యస్.పి. కెనాల్

ఐటమ్ నం.5 :- ప్రకాశం జిల్లా, సంతనూతలపాడు సబ్ రిజిష్ట్రీ, సంతనూతలపాడు మండలం, చిలకపాడు గ్రామం, సర్వే నెం.153/1సి లో య.0-13 సెంట్లుకు హద్దులు :
ఉత్తరం : వడ్డెళ్ళ కొండయ్య, **దక్షిణం** : కొంకా వెంకట సుబ్బయ్య భూమి
తూర్పు : యన్.యస్.పి. కెనాల్, **పడమర** : పాటిబండ్ల శ్రీను

ఐటమ్ నం.6 :- ప్రకాశం జిల్లా, సంతనూతలపాడు సబ్ రిజిష్ట్రీ, సంతనూతలపాడు మండలం, చిలకపాడు గ్రామం, సర్వే నెం.164/20 లో య.0-52 సెంట్లుకు హద్దులు :
ఉత్తరం : బొల్లినేని సీతారామయ్య భూమి, **దక్షిణం** : దారి
తూర్పు : దారి, **పడమర** : బొల్లినేని తిరుపతి స్వామి

ఐటమ్ నం.7 :- ప్రకాశం జిల్లా, సంతనూతలపాడు సబ్ రిజిష్ట్రీ, సంతనూతలపాడు మండలం, చిలకపాడు గ్రామం, సర్వే నెం.60 లో య.0-08 సెంట్లుకు హద్దులు :
ఉత్తరం : బొల్లినేని క్రిష్ణయ్య భూమి, **దక్షిణం** : వాగు
తూర్పు : బొల్లినేని క్రిష్ణయ్య భూమి, **పడమర** : రోడ్డు

ఐటమ్ నం.8 :- ప్రకాశం జిల్లా, సంతనూతలపాడు సబ్ రిజిష్ట్రీ, సంతనూతలపాడు మండలం, చిలకపాడు గ్రామం, సర్వే నెం.26/1 లో య.0-30 సెంట్లు షెడ్డు మరియు ఖాళీ షెడ్డుకు హద్దులు :
ఉత్తరం : బొల్లినేని పాపారావు, **దక్షిణం** : బొల్లినేని వెంకట సుబ్బయ్య
తూర్పు : రోడ్డు, **పడమర** : బొల్లినేని తిరుపతి స్వామి

ఐటమ్ నం.9 :- ప్రకాశం జిల్లా, సంతనూతలపాడు సబ్ రిజిష్ట్రీ, సంతనూతలపాడు మండలం, చిలకపాడు గ్రామం, సర్వే నెం.42/15 లో య.0-16 సెంట్లుకు హద్దులు :
ఉత్తరం :బొల్లినేని వెంకటేశ్వర్లు, వగైరాలు, **దక్షిణం** : బొల్లినేని వీరరాఘవులు
తూర్పు :బొల్లినేని వెంకట సుబ్బయ్య, **పడమర:** వడ్డెళ్ళ వెంకటేశ్వర్లు

ఐటమ్ నం.10 :- ప్రకాశం జిల్లా, సంతనూతలపాడు సబ్ రిజిష్ట్రీ, సంతనూతలపాడు మండలం, చిలకపాడు గ్రామం, సర్వే నెం.260/2 లో య.0-71 సెంట్లుకు హద్దులు :
ఉత్తరం : కఠారి శేషారావు, **దక్షిణం** : పాటిబండ్ల శ్రీనివాసరావు
తూర్పు : నల్లవాగు, **పడమర** : మద్దినేని రవణమ్మ

ఐటమ్ నం.11 :- ప్రకాశం జిల్లా, సంతనూతలపాడు సబ్ రిజిష్ట్రీ, సంతనూతలపాడు మండలం, చిలకపాడు గ్రామం, సర్వే నెం.175/4సి లో య.0-50 సెంట్లుకు హద్దులు :
ఉత్తరం : యన్.యస్.పి. కెనాల్, **దక్షిణం** : దుగ్గినేని వెంకటస్వామి, వగైరా
తూర్పు : డొంక, **పడమర** : బాలినేని వెంకయ్య

ఐటమ్ నం.12 :- ప్రకాశం జిల్లా, సంతనూతలపాడు సబ్ రిజిష్ట్రీ, సంతనూతలపాడు మండలం, చిలకపాడు గ్రామం, సర్వే నెం.170/1సి లో య.1-01 సెంట్లుకు హద్దులు :
ఉత్తరం : బొల్లినేని కాంతయ్య, **దక్షిణం** : బొల్లినేని వెంకటేశ్వర్లు
తూర్పు : కుంచాల వెంకటేశ్వర్లు, **పడమర** : కొణికి కోటయ్య

ఐటమ్ నం.13 :- ప్రకాశం జిల్లా, సంతనూతలపాడు సబ్ రిజిష్ట్రీ, సంతనూతలపాడు మండలం, చిలకపాడు గ్రామం, సర్వే నెం.175/1 లో య.1-76 సెంట్లుకు హద్దులు :
ఉత్తరం : గుట్లపల్లి శేషయ్య, వగైరాలు, **దక్షిణం** : బొల్లినేని వెంకటేశ్వర్లు
తూర్పు : పాటిబండ్ల శ్రీనివాసులు, **పడమర** : బొడ్డు వెంకటేశ్వర్లు, వగైరాలు

ఐటమ్ నం.14 :- ప్రకాశం జిల్లా, సంతనూతలపాడు సబ్ రిజిష్ట్రీ, సంతనూతలపాడు మండలం, చిలకపాడు గ్రామం, సర్వే నెం.260/4 లో య.0-65 సెంట్లుకు హద్దులు :
ఉత్తరం : పాటిబండ్ల శ్రీనివాసరావు, **దక్షిణం** : పరిటాల వెంకట సుబ్బమ్మ
తూర్పు : పరిటాల వెంకట సుబ్బమ్మ, **పడమర** : నల్లవాగు

ఐటమ్ నం.15 :- ప్రకాశం జిల్లా, సంతనూతలపాడు సబ్ రిజిష్ట్రీ, సంతనూతలపాడు మండలం, చిలకపాడు గ్రామం, సర్వే నెం.284/2 లో య.0-73 సెంట్లుకు హద్దులు :
ఉత్తరం : పాటిబండ్ల శ్రీనివాసరావు, **దక్షిణం** : పరిటాల వెంకట సుబ్బమ్మ
తూర్పు : నల్లవాగు, **పడమర** : బెజవాడ వెంకటేశ్వర్లు, వగైరా

ఐటమ్ నం.16 :- ప్రకాశం జిల్లా, సంతనూతలపాడు సబ్ రిజిష్ట్రీ, సంతనూతలపాడు మండలం, చిలకపాడు గ్రామం, సర్వే నెం.175/4ఎ లో య.0-64 సెంట్లుకు హద్దులు :
ఉత్తరం : పాటిబండ్ల శ్రీనివాసరావు, **దక్షిణం** : పంటకాలువ
తూర్పు : డొంక, **పడమర** : బొల్లినేని వెంకటేశ్వర్లు

ఐటమ్ నం.17 :- ప్రకాశం జిల్లా, అమ్మనబ్రోలు సబ్ రిజిష్ట్రీ, నాగులుప్పలపాడు మండలం, కనుపర్తి శివారు, వినోదరాయునిపాలెం గ్రామం, సర్వే నెం.355 లో య.1-20 సెంట్లుకు హద్దులు:
ఉత్తరం : నడిపినేని సీతారామయ్య, **దక్షిణం** : అవనిగంటి నాగయ్య
తూర్పు : పత్తిపాటి వెంకటేశ్వర్లు, **పడమర** : పత్తిపాటి కోటయ్య

ఐటమ్ నం.18 :- 1.ప్రకాశం జిల్లా, సంతనూతలపాడు సబ్ రిజిష్ట్రీ, సంతనూతలపాడు మండలం, చిలకపాడు గ్రామంలో గల టుబాకో బ్యారన్, విస్తీర్ణం య.0-10 సెంట్లు, టి.బి.నెం. జి.ఆర్.నెం : 20-018-425, టి.బి. బ్యారన్ నెం : 20-018-027కు హద్దులు:
తూర్పు : రోడ్డు, **పడమర** : బొలినేని తిరుపతయ్య
ఉత్తరం : బొలినేని వెంకట సుబ్బయ్య, **దక్షిణం** : యూనియన్ బ్యాంక్
2.ప్రకాశం జిల్లా, సంతనూతలపాడు సబ్ రిజిష్ట్రీ, సంతనూతలపాడు మండలం, చిలకపాడు గ్రామంలో గల టుబాకో బ్యారన్, విస్తీర్ణం య.0-10 సెంట్లు, టి.బి.నెం. జి.ఆర్.నెం : 20-018-158, టి.బి. బ్యారన్ నెం : 20-018-028కు హద్దులు:
తూర్పు : రోడ్డు, **పడమర** : బొలినేని తిరుపతయ్య
ఉత్తరం : బొలినేని లక్ష్మయ్య, **దక్షిణం** : రోడ్డు

// కోర్టువారి ఉత్తర్వులతో //

ఒంగోలు **కరణం వాసుదేవరావు**
తేది : **20-01-2024** **పిటీషనర్లు / వాదుల తరపు న్యాయవాది, ఒంగోలు**

రాస్తారోకో చేస్తున్న అంగన్‌వాడీలు

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

ప్రజాశక్తి-మద్దిపాడు

అంగన్వాడీల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు అన్నారు. మండల కేంద్రమైన మద్దిపాడులో అంగన్వాడీలు చేపట్టిన దీక్షలు శనివారం 40వ రోజుకు చేరుకున్నాయి. కార్యక్రమంలో అంగన్వాడీ జిల్లా అధ్యక్షురాలు అన్నపూర్ణ, సిఐటియు నాయకులు ఉబ్బ ఆదిలక్ష్మి, ఏఐటిసియు నాయకులు పావులూరు అంజయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఉబ్బ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మద్దిపాడులో రాస్తారోకో

కార్మిక, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మద్దిపాడులో రాస్తారోకో నిర్వహించారు. రాస్తారోకోలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఉబ్బ వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ నాయకులు పావులూరి అంజయ్య, రైతు సంఘం మద్దిపాడు నాయకులు కనపర్తి సుబ్బా రావు, వెంకటరామిరెడ్డి, సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు కాసిం, ఆదిలక్ష్మి, కాంగ్రెస్ నాయకులు సుబ్బారావు, ఆటో యూనియన్ కార్యదర్శి హుస్సేన్ పాల్గొన్నారు.

పెద్దదోర్నాల: అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె 40వ రోజుకు చేరింది. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శులు దుగ్గెంపూడి తిరుపతి రెడ్డి, అంగన్‌వాడీ నాయకులు పాల్గొన్నారు.

కట్టుదిట్టంగా 'నవోదయ' ప్రవేశ పరీక్ష

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

జవహర్ నవోదయ ఆరో తరగతి ప్రవేశ పరీక్ష కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య ప్రశాంతంగా ముగిసిందని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. స్థానికంగా నాలుగు పరీక్ష కేంద్రాలను విద్యార్థుల కోసం కేటాయించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో 336 మంది విద్యార్థులు పరీక్ష రాసే విధంగా ఏర్పాట్లు చేశారు. మొత్తంగా 1,344 మంది విద్యార్థులకు గాను 811 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు.

బీసీల అభ్యున్నతి టిడిపితోనే..: ఉగ్ర

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి పట్టణంలోని అమరావతి గ్రౌండ్లో శనివారం సాయంత్రం టిడిపి బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు చింతలపూడి తిరుపాలు అధ్యక్షతన జయహెూ బీసీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కనిగిరి నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహాండ్డి మాట్లాడుతూ బీసీల అభ్యున్నతి టిడిపితోనే సాధ్యమవుతుందని అన్నారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు తమ్మినేని శ్రీనివాసరెడ్డి, నాయకులు ఇండ్ల నరసయ్య, కనిగిరి మనోహర్రావు, బారాయిమామ్, గవదగట్ల మాల కొండయ్య, జి నరసింహారావు, ఎలమంద, దొరసాని, ఈదర రవి కుమార్, నారాయణ, ఉదయగిరి బాలచెన్నయ్య పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కుడుములకుంట్ల గ్రామంలో ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆర్థిక సహకారంతో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి అధ్యక్షతన నియోజకవర్గస్థాయి క్రికెట్ మ్యాచ్‌లు నిర్వహించారు. విజేతలకు బహుమతులను శనివారం మాజీ శాసనసభ్యులు ఉగ్ర నరసింహారెడ్డి ఆర్థిక సాయంతో అందజేశారు.


మాట్లాడుతున ఉగ్ర నరసింహారెడ్డి

ఆర్థిక బకాయిలు చెల్లించాలని నిరసన ర్యాలీ

ప్రజాశక్తి-దర్శి

రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు పీఆర్సీ, టీఏ బకాయిలు ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు చెల్లించాలని యూటీఎఫ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి మీగడ వెంకటేశ్వరరెడ్డి అన్నారు. శనివారం యూటీఎఫ్ దర్శి ప్రాంతీయ మండలాల ఆధ్వర్యంలో ఆర్థిక బకాయిలు చెల్లించాలని కోరారు. గడియార స్తంభం సెంటర్లో ఉద్యోగులు, ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి ధనిరెడ్డి వెంకటరెడ్డి అధ్యక్షత వహించారు. జిల్లా సహాయ అధ్యక్షులు అబ్దుల్ హై, కార్యదర్శి రాజశేఖర్, దర్శి, దొనకొండ, కురిచేడు, ముండ్లమూరు, తాళ్లూరు మండలాల బాధ్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మీగడ వెంకటేశ్వర్లరెడ్డి

'బాలినేని'ని విమర్శిస్తే బుద్ధి చెబుతాం: కల్లూరి

ప్రజాశక్తి-పామూరు

మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డిని విమర్శిస్తే తగిన బుద్ధి చెబుతామని వైసిపి సీనియర్ నాయకులు కల్లూరు రామిరెడ్డి హెచ్చరించారు. శనివారం ఆయన నివాసంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రామిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కనిగిరికి ఎవరిని అభ్యర్థిగా పెట్టిన తాము వారి గెలుపునకు కృషి చేస్తామని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో దద్దాల నారాయణ యాదవ్‌ను గెలిపించేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని కోరారు. సమావేశంలో అడ్వకేట్ రామసుబ్బారెడ్డి, అంబటి కొండారెడ్డి, అనంతరెడ్డి, గట్ల భాస్కర్‌రెడ్డి, అంచూరి సత్యనారాయణ పాల్గొన్నారు.

సబ్సిడీపై రుణాలివ్వాలి

ప్రజాశక్తి-చీమకుర్తి

ప్రతి గొర్రెల కాపరికి 50 శాతం సబ్సిడీ రుణాలు ఇవ్వాలని రాష్ట్ర కార్యదర్శి కిలారి పెద్దబ్బాయి, జిల్లా కార్యదర్శి తోట తిరుపతిరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏపీ గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయి గొర్రెల కాపరుల అవగాహన తరగతులు చీమకుర్తిలోని దాచూరి రామిరెడ్డి భవన్ (యుటిఎఫ్ ఆఫీస్)లో శనివారం జరిగాయి. ఈ తరగతులకు ముఖ్యఅతిథిగా సంఘం రాష్ట్ర కార్యదర్శి కిలారి పెద్దబ్బాయి పాల్గొని ప్రారంభోపన్యాసం చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ విధానాలు వృత్తిదారుల సమస్యలపై ప్రజాసంఘాల రాష్ట్ర నాయకులు పూనాటి ఆంజనేయులు వివరించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ వెంకటరెడ్డి, చీమకుర్తి మండల అధ్యక్ష కార్యదర్శులు తాళ్లూరి శ్రీనివాసరావు, బొడ్డు రామ్మూర్తి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కిలారి పెద్దబ్బాయి

అభ్యర్థుల ఎంపిక కొలిక్కి వచ్చినట్టేనా?

(మొదటిపేజీ తరువాయి)

ప్రకటించారు. వేమూరు నుంచి నక్కా ఆనందబాబు, బాపట్ల నుంచి వేగేశన నరేంద్రవర్మ పోటీ చేయనున్నట్లు తెలుస్తోంది. చీరాల నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జిగా ఉన్న ఎంఎం కొండయ్య అక్కడ నుంచే ఎన్నికల్లో పోటీ చేసే యోచనలో ఉన్నారు. ఈ మేరకు నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తూ పార్టీ పిలుపునిచ్చిన అన్ని కార్యక్రమాలనూ నిర్వహిస్తూ వస్తున్నారు. చీరాలలో గతంలో టిడిపి తరపున పోటీ చేసి ఎమ్మెల్యేలుగా గెలుపొందిన చిమటా సాంబు, డాక్టర్ పాలేటి రామారావు, కరణం బలరామకృష్ణమూర్తి అనంతర కాలంలో వైసిపి బాట పట్టారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు వరకు టిడిపిలో ఉన్న మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ కూడా ఆ తరువాత వైసిపిలో చేరారు. దీంతో టిడిపికి చెందిన ద్వితీయ శ్రేణి నేతలందరూ కూడా వైసిపిలోనే ఉండిపోయారు. చీరాలలో టిడిపికి గణనీయమైన సంఖ్యలో ఓటర్లు ఉన్నప్పటికీ బలమైన నేత లేకుండా పోయారు. ఈ దశలో ఎంఎం కొండయ్య చీరాల టిడిపి ఇన్‌ఛార్జిగా వచ్చారు. టిడిపి వర్గీయులనందరినీ ఒకచోట చేర్చి పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేయడంతో పాటు ఆర్థికంగా కూడా పలువురికి అండగా నిలిచారు. చీరాల నుంచి వైసిపి తరపున కరణం బలరాం కుమారుడు వెంకటేష్ పోటీ చేయనున్నారు. ఈ ఎన్నికల మొత్తాన్ని కరణం బలరాం పర్యవేక్షించనున్నారు. టిడిపి టిక్కెట్‌ను కొండయ్యతో పాటు పలువురు చేనేత వర్గానికి చెందిన వారు కూడా ఆశిస్తున్నారు. టిడిపి తరపున బాపట్ల పార్లమెంట్ అభ్యర్థి ఎవరు అనేది ఇంకా తేలలేదు. చీరాల నియోజకవర్గం నుంచి ఎవరిని ఎన్నికల బరిలో నిలపాలనే విషయమై కూడా పార్టీలో స్పష్టత లేదు.

పర్చూరు నుంచి వైసిపి తరపున మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ పోటీ చేయాల్సి ఉంది. ఇందుకోసమే పార్టీ అధినేత జగన్ ఆమంచిని పర్చూరు పంపారు. కానీ ఇటీవల ఆ పార్టీ కాపు సామాజిక వర్గానికి చెందిన అందరికీ అనుకూలమైన మరో నేత కోసం అన్వేషణ చేస్తున్నట్లు తెలుస్తోంది. అలా ఎవరూ లభించకపోతే చివరికి ఆమంచినే పర్చూరు ఎన్నికల బరిలో ఉంటారని చెబుతున్నారు. ఆమంచికి చీరాల నుంచి పోటీ చేయాలన్న ఆలోచన ఉన్నప్పటికీ పరిస్థితులు అందుకు అనుకూలంగా లేవని తెలుస్తోంది. బాపట్ల నుంచి ప్రస్తుత ఎమ్మెల్యే కోన రఘుపతి, అద్దంకి నుంచి పాణెం హనుమరెడ్డి, రేపల్లె నుంచి ఈపూరి గణేష్, వేమూరు నుంచి వరికూటి అశోక్‌బాబు ఎన్నికల్లో వైసిపి తరపున పోటీ చేయనున్నారు.

రహదారులు దిగ్బంధం

(మొదటిపేజీ తరువాయి)

గంటెనపల్లి శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి, చీకటి శ్రీనివాసరావు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బి రఘురాం, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వి.బాలకోటయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ వినోద్, సిఐటియు నగర కార్యదర్శి మహేష్ ప్రసంగించారు.

నేతలను అరెస్ట్ చేసిన పోలీసులు

అంగన్‌వాడీ సమ్మెకు మద్దతుగా చేపట్టిన రాస్తారోకోతో రహదారికి ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి. దీంతో తాలూకా పోలీసులు అక్కడికి చేరుకొని నేతలు కంకణాల ఆంజనేయులు, కంకణాల రమాదేవి, చీకటి శ్రీనివాసరావు, గంటెనపల్లి శ్రీనివాసులు, తంగిరాల మహేష్, తంబి శ్రీనివాసులు, పివిఆర్ చౌదరిని అరెస్టు చేసి ఒంగోలు వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. తరువాత నాయకులను సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. కార్యక్రమంలో కేంద్ర కార్మిక, కర్షక, ప్రజాసంఘాల నేతలు పాల్గొన్నారు.

మార్టూరులో ఉద్రిక్తత

మార్టూరు రూరల్: మార్టూరులో అంగన్‌వాడీల రాస్తారోకో ఉద్రిక్తత చోటుచేసుకుంది. మార్టూరు హీరో షోరూమ్ ఎదురు జాతీయ రహదారిపై అంగన్‌వాడీలు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల హనుమంతరావు ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ క్రమంలో జాతీయ రహదారిపై ట్రాఫిక్ నిలిచిపోయింది. విజయవాడ నుంచి చెన్నై వైపు వెళుతున్న ఇద్దరు వ్యక్తులు అంగన్వాడీల వద్దకు వచ్చి రాయడానికి వీలులేని భాషలో దుర్భషలాడటం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ఒళ్లు బలిసి సమ్మె చేస్తున్నారంటూ ఆ వ్యక్తులు తీవ్ర పదజాలాన్ని వినియోగించడంతో అంగన్‌వాడీలు తీవ్ర మనోవేదనకు గురయ్యారు. తమకు కనీస వేతనాలు చెల్లించాలంటూ 40 రోజులుగా ఇళ్లు వదిలి పెట్టి రోడ్లపై ఉన్న తమను దుర్భాషలాడటం తగదంటూ యూనియన్ నాయకులు తాళ్లూరి రాణి, పల్లెపోగు శ్యామల, నాగపుష్పరాణి హెచ్చరించారు. సమాచారం అందుకున్న మార్టూరు పోలీసులు రాస్తారోకో వద్దకు చేరుకొని ఎక్కువ సేపు ట్రాఫిక్ నిలిపివేయడం నిబంధనలకు విరుద్ధమని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల హనుమంతరావును పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. దీంతో భగ్గుమన్న అంగన్‌వాడీలు ర్యాలీగా పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకోవడంతో పోలీసులు హనుమంతరావును విడిచిపెట్టారు.

శ్రీశైలం ఘాట్ రోడ్డులో పులి సంచారం!

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాల నుంచి శ్రీశైలం వెళ్లే ఘాట్ రోడ్డులోని నల్లమల్ల అడవి ప్రాంతంలో పులి కనిపించిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పెద్దదోర్నాల ఫారెస్ట్ రేంజర్ విశ్వేశ్వరరావు తెలిపిన వివరాల మేరకు.. రెండు రోజుల క్రితం దోర్నాల నుంచి శ్రీశైలంకు వెళ్లే ఘాట్ రోడ్డులో పులి కనిపించినట్లు ప్రయాణికులు తమకు సమాచారం అందించారన్నారు. అయితే శ్రీశైలం వెళ్లే భక్తులు భయాందోళన చెందాల్సిన అవసరం లేదని, తమ నిఘా కొనసాగుతుందని అన్నారు.

రోడ్డుప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

ప్రజాశక్తి-కొండపి

గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో వ్యక్తికి తీవ్రగాయాలైన సంఘటన మండలంలోని నేతివారి పాలెం గ్రామం జరుగుమల్లి మండలం కామేపల్లి సబ్ స్టేషన్ మధ్య చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. టంగుటూరు మండలం కారుమంచి గ్రామానికి చెందిన కాలేశా జరుగుమల్లి మండలం కామేపల్లి గ్రామానికి పని మీద ద్విచక్ర వాహనంపై వచ్చి తిరుగు ప్రయాణంలో కామేపల్లి నుంచి నేతివారిపాలెం పోయే మార్గంలో ఉన్న సబ్ స్టేషన్ దాటాక వెనుక నుంచి గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో కాలేషాకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే 108 వాహనంలో కొండపి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వచ్చారు. కాలేషా పరిస్థితి గమనించిన వైద్యులు వెంటనే రిమ్స్‌కు తరలించారు.

యువకుడిపై కేసు నమోదు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం తహశీల్దారు కె రవీంద్రారెడ్డిపై దురుసుగా ప్రవర్తించిన యువకుడిపై కేసు నమోదు చేసినట్లు సబ్ ఇన్‌స్పెక్టర్ ఎంవి రాజేష్ శనివారం తెలిపారు. పొలం రాస్తా సమస్యపై పట్టణానికి చెందిన సాయి అనే యువకుడు మాట్లాడేందుకు తహశీల్దారు కార్యాలయానికి వచ్చి దురుసుగా ప్రవర్తించాడు. తహశీల్దారు విధులకు ఆటంకం కలిగించడంతో ఆయన ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

'ఇండియా కూటమి' గెలుపే లక్ష్యం

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

దేశవ్యాప్తంగా బిజెపి వ్యతిరేక శక్తులను ఏకతాటిపై తెచ్చి, ఇండియా కూటమి గెలుపే లక్ష్యంగా "మేలుకో ఆంధ్రప్రదేశ్" పనిచేస్తుందని ఏపి రాష్ట్ర టీం సభ్యులు తెలిపారు. శనివారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో జరిగిన సమావేశంలో పాల్గొన్న ఏపి టీం సభ్యులు కేఎం అబ్దుల్ సుభాన్, రమేష్, పట్నాయక్ మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపిజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ రజాక్, ఐజేయు నాయకులు ఎన్‌వి రమణ, ముస్లిం లీగ్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ ఇస్మాయిల్ పాల్గొన్నారు.

మాస్టర్స్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్

ప్రజాశక్తి-ఒంగోలు

జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యం లో ఈ నెల 28న ఎంపిక టోర్నమెంట్ వేదిక లార్డ్ కష్ణ బ్యాడ్మింటన్ అకాడమీ ద్వారా ఖరారు చేయబడిందని ప్రెసిడెంట్ జెఎస్ లక్ష్మణ్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. వయసు పరిమితి 35 సంవత్సరాల నుండి 75 సంవ త్సరాల వరకు మాత్రమేనన్నారు. రాజమహేంద్రవరంలో జరగనున్న నాలుగో రాబోయే ఏపీ స్టేట్ వెటరన్ బ్యాడ్మిం టన్ ఛాంపియన్‌షిప్‌కు ఈ సెలక్షన్ జరగనుందన్నారు. ఈ నెల 26న ఎంట్రీలకు చివరి తేదీ అని, సింగిల్స్ విభాగంలో విజేత మరియు రన్నర్, డబుల్స్ విభాగంలో విజేతలు రాష్ట్రస్థాయి టోర్నమెంట్‌కి ఎంపిక చేయబడతారని చెప్పారు. 9398260109, 9000945211, 9440267555 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

రాజంపల్లిలో వన మహోత్సవం

ప్రజాశక్తి-దర్శి

మండలంలోని రాజంపల్లిలో వనమహోత్సవం సందర్భంగా ఆచార్య రంగా వ్యవసాయ విద్యాలయం బాపట్ల కళాశాల వారి ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ జరిగింది. గ్రామస్తులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు మద్దతుగా రాస్తారోకో

అంగన్‌వాడీలకు మద్దతుగా చీరాలలో రాస్తారోకో

ప్రజాశక్తి - చీరాల

అంగన్‌వాడీలపై రాష్ట్ర ప్రభుత్వం కక్ష్య పూరితంగా వ్యవహరిస్తుందని సిఐటియు కార్యదర్శి ఎం వసంతరావు ఆరోపించారు. అంగన్‌వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కారించకుండా ఎస్మా చట్టం ప్రయోగించి భయభ్రాంతులకు గురి చేయటాన్ని వ్యతిరేకిస్తూ స్థానిక బస్టాండ్ సెంటర్లో రాస్తా రోకో చేశారు. 39రోజులుగా జీతాలు పెంచాలంటూ ధర్నా చేస్తున్న అంగన్‌వాడీలపై ఎస్మా చట్టం ప్రయోగించడం బాధాకరమని అన్నారు. సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎన్నికలకు ముందు తన పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు తెలంగాణా కన్నా అధికంగా వేతనం ఇవ్వాలని కోరారు. సమ్మె విరమించి విధుల్లోకి హాజరు కాకుంటే విధుల నుండి తొలగిస్తామని షో కాజ్ నోటీసులు జారీ చేయడం అప్రజా స్వామికమని అన్నారు. ఇప్పటికైనా సమస్యలు పరిష్కరించి పుణ్యం కట్టుకోండని కోరుతున్నామని తెలిపారు. అంగన్‌వాడీల సమ్మెకు మద్దతుగా సిఐటియు ఆధ్వర్యంలో ముఠా యూనియన్ నాయకులు రాస్తారోకో చేశారు. కార్యక్రమంలో బి వెంకటేశ్వర్లు, ఐవి ప్రసాదు, కార్తీక్, జి సుధాకర్ పాల్గొన్నారు.

సంతమాగులూరులో అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా

సంతమాగులూరు : ఐసిడిఎస్ కార్యాలయం ముందు 40రోజులుగా అంగన్‌వాడీల నిరసనలు, దీక్షలు చేస్తున్నారు. ఐసిడిఎస్ కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. రానున్న కాలంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు మస్తాన్ బీ, శ్రీదేవి, ఎస్తేరురాణి, నిర్మల, ఆదెమ్మ, రమణ, మల్లేశ్వరి పాల్గొన్నారు.

అధికారులు రాత్రి విధులకు నిరసనగా వేటపాలెంలో ధర్నా

వేటపాలెం : అంగన్‌వాడీలను భయపెట్టి విధుల్లోకి తీసుకోవాలనుకోవడం సహేతుకమైన చర్య కాదని సిఐటియు అధ్యక్ష, కార్యదర్శులు ఎన్ బాబూరావు, ఎం వసంతరావు అన్నారు. స్థానిక ఐసిడిఎస్ ఆఫీస్ నందు అంగన్‌వాడీల నిరసనకు దిగారు. రాష్ట్ర ప్రభుత్వం నియంతృత్వ విధానాలను అనుసరిస్తుందని అన్నారు. ఉద్యోగం పోతుందని బెదిరిస్తూ విధుల్లో చేరాలని అధికారులు ఒత్తిడి చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకురాలు పి ప్రమీల, జి సుజీవన, ఎ బ్యులా, విజయలక్ష్మి, శిరీష, ఆదిలక్ష్మి, జయలక్ష్మి, డి బుల్లెమ్మాయి, టీ పద్మ పాల్గొన్నారు.

కొల్లూరులో మద్దతుగా రౌండ్‌టేబుల్ సమావేశం

కొల్లూరు : అంగన్‌వాడీ యూనియన్ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె కొనసాగిస్తున్నారు. సిఐటియు ఆధ్వర్యంలో టిడిపి, జనసేన, సిపిఐ, కాంగ్రెస్ నాయకులతోపాటు వివిధ సంఘాల నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సమావేశానికి సిఐటియు నాయకులు బి సుబ్బారావు అధ్యక్షత వహించారు. టిడిపి అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కనకాల మధుసూదన ప్రసాద్, కాంగ్రెస్ ఇన్చార్జి, గ్రేస్ ఫౌండేషన్ అధినేత షాలేం రాజు, జనసేన మండల అధ్యక్షులు చలమయ్య, సిపిఎం నాయకులు వేములపల్లి వెంకటరామయ్య, కృపానందం, సిపిఐ నాయకులు బావిరెడ్డి, ప్రభాకర్ పాల్గొన్నారు.

నిజాంపట్నంలో అంబేద్కర్ చిత్రపటానికి వినతి

నిజాంపట్నం : అంగన్‌వాడీల సమ్మె శిబిరంలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ చేసిన సిఎం జగన్ అంబేద్కర్ ఆస్ఫూర్తితో రాజ్యాంగంలో కల్పించిన హక్కులను కాపాడాలని, అంగన్‌వాడీల సమస్యలు పరిష్కారం చేయాలని అంబేద్కర్ చిత్రపటానికి దండాలు పెట్టి నిరసన తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ నాయకులు ఉషారాణి, నాగదేవత, గాయత్రి, శ్రీలత, ధనలక్ష్మి పాల్గొన్నారు.

రేపల్లెలో అంగన్‌వాడీలకు రాజకీయ పార్టీల మద్దతు

రేపల్లె : అంగన్‌వాడీల సమస్యలు పరిష్కారంచేయాలని, అంగన్‌వాడీలకు మద్దతుగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్లో కార్మిక సంఘాలు, సిపిఎం, సిపిఐ నాయకులు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేశారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్, సిపిఐ నాయకులు కన్నెగంటి రమేష్, యు రామకృష్ణ, వి సుబ్బారావు, కె మల్లి, బి నాగరాజు, కె గోపి, జి దానియేలు, కెవి లక్ష్మణరావు, సిపిఎం నాయకులు వై కిషోర్, కె రమేష్, కె ఆశీర్వాదం, అంగన్‌వాడీ జిల్లా అధ్యక్షురాలు కె యూస్నీ, ఎన్ కృష్ణకుమారి, జ్యోతి, నిర్మల జ్యోతి, వై కృష్ణకుమారి, విజయలక్ష్మి, సునీత, రజిని పాల్గొన్నారు.

ఇంకొల్లు తహశీల్దారు కార్యాలయం వద్ద ధర్నా

ఇంకొల్లు రూరల్: అంగన్‌వాడీ కార్యకర్తలు చేస్తున్న పోరాటం 40 రోజులు చేరుకుంది. స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద అంగన్‌వాడీ కార్యకర్తలు ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా విధులకు హాజరు అయ్యేది లేదని తేల్చి చెప్పారు. కార్యక్రమంలో సిఐటియు కార్యదర్శి నాగండ్ల వెంకట్రావు, అనూరాధ, జ్యోతి, సుజాత, రమాదేవి, ఎస్తేరు రాణి, పరమగీతం, వెంకటరమణ, సంధ్యారాణి పాల్గొన్నారు.

కారంచేడులో అంగన్‌వాడీల ప్రార్థనలు

కారంచేడు : అంగన్‌వాడీల సమస్యల పరిష్కారం కోసం జరుగుతున్న ఆందోళన శనివారంతో 40వ రోజుకు చేరింది. స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు ఆందోళన చేశారు. ప్రభుత్వం మనసు మార్చి తమ సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అంగన్‌వాడీ యూనియన్ నాయకులు అనిత, హాఫీజా, కళ్యాణి, క్రీస్తు రాజ్యం పాల్గొన్నారు.

చెరుకుపల్లిలో అంగన్‌వాడీల ధర్నా

చెరుకుపల్లి : అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వం బెదిరింపు ధోరణికి పాల్పడుతుందని, నాలుగు రోజులుగా విజయవాడలో నిరాహార దీక్షలు కొనసాగిస్తున్నప్పటికీ ప్రభుత్వం ఏమాత్రం స్పందించక పోవడం బాధ్యతారాహిత్యమని సిఐటియు జిల్లా అధ్యక్షుడు సిహెచ్ మనిలాల్ అన్నారు. సమస్యలు పరిష్కరించడంలో విఫలమైన ప్రభుత్వం అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి గొప్పలు చెప్పుకుంటూ అంబేద్కర్ ఆశయాలకు తూట్లు పొడుస్తుందని అన్నారు. చలో విజయవాడ కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.

భట్టిప్రోలులో ఐక్యత చాటుతున్న అంగన్‌వాడీలు

భట్టిప్రోలు : అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద సమ్మె శిబిరంలో అంగన్‌వాడీ కార్యకర్తలు చేయి చేయి కలుపుతూ ఐక్యతను చాటారు. ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టిన సమ్మెను కొనసాగిస్తామని హెచ్చరించారు. అక్క, చెల్లెమ్మలంటూ జగన్మోహన్‌రెడ్డి ఊదరగొట్టి ఓట్లు వేయించుకొని నేడు అదే అక్క చెల్లెమ్మల సమస్యలు పరిష్కరించకుండా నిర్బంధాలు ప్రయోగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

వేమూరులో మృతి చెందిన అంగన్‌వాడీ కార్యకర్తకు నివాళి

వేమూరు : అంగన్‌వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా శనివారం మృతి చెందిన అంగన్‌వాడీ కార్యకర్తల చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. సిఎం జగన్మోహన్‌రెడ్డి అంగన్‌వాడీల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. ఉద్యమ బాటలో ఉన్న అంగన్వాడీ కార్యకర్తలు అనారోగ్యానికి గురై మృతి చెందటం బాధాకరమని సిఐటియు నాయకులు బి అగస్టీన్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఎన్ని రకాల ఎస్మాలు ఉపయోగించిన సమస్యలు పరిష్కారం అయ్యేవరకు ఆందోళన కొనసాగిస్తామని హెచ్చరించారు.

పర్చూరు : స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద అంగన్‌వాడీ కార్యకర్తలు ధర్నా చేశారు. సమస్యలు పరి ష్కరించాలని ప్రార్ధనలు చేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు కె శ్రీనివాసరావు, బి చినదాసు, ఎం డేవిడ్, రైతు సంఘం ఉపాధ్యక్షులు బండి శంకరయ్య పాల్గొన్నారు.

పర్చూరులో అంగన్‌వాడీ సమస్య పరిష్కారం కోరుతు ప్రార్ధనలు

నిలిచిపోయిన ట్రాఫిక్

జిబిసీ రోడ్డులో అంగన్‌వాడీల రాస్తారోకో

ప్రజాశక్తి - బాపట్ల

అంగన్‌వాడీల సమ్మె తీవ్ర రూపం దాలుస్తోంది. పట్టణంలో అంగన్‌వాడీ కార్యకర్తలు సమ్మె శిబిరం నుండి పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. జిబిసి రోడ్డులో బైఠాయించి రాస్తారోకో చేశారు. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద పెట్టున్న నినాదాలు చేశారు. జగన్మోహన్‌రెడ్డి అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీ నెరవేర్చే వరకు సమ్మె వీడి విధులకు హాజరయ్యేది లేదని అన్నారు. పోలీసులు జోక్యం చేసుకుని అంగన్‌వాడీలకు నచ్చచెప్పి రాస్తారోకో విరమింప చేశారు. అంగన్‌వాడీ యూనియన్ అధ్యక్షురాలు శైలశ్రీ మాట్లాడుతూ సిఎం జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరారు. 40రోజులుగా రోడ్డెక్కి సమ్మె చేస్తున్న మహిళల సమస్యలు తీర్చలేని సిఎం మహిళలకు ఇచ్చే గౌరవం ఇదేనాని ప్రశ్నించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్, సిఐటియు నాయకులు శరత్, సీతామహాలక్ష్మి, శ్రీలత, గీత పాల్గొన్నారు.

బాపట్ల అంబేద్కర్ సెంటర్లో అంగన్‌వాడీల రాస్తారోకో

మైనర్ వాహన చోదకులు ప్రమాదానికి గురైతే

వాహన యజమానిపై కఠినచర్యలు

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

మైనర్లు వాహనం నడుపుతూ రోడ్డుప్రమాదానికి గురయితే వాహన యజమానిపై కూడా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ వకుల్‌జిందాల్ ప్రజలను హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శనివారం జిల్లా పోలీస్ అధికారులు 'నో యాక్సిడెంట్ డే' కార్యక్రమాన్ని జిల్లాలో నిర్వహించారు. ముఖ్యమైన కూడళ్ళు, బ్లాక్ స్పాట్స్, యాక్సిడెంట్ ప్రోన్ ఏరియాల వద్ద పోలీస్ అధికారులు, సిబ్బంది రోడ్డు భద్రతా, ట్రాఫిక్ నియమాలపై, హెల్మెట్, సీటు బెల్టు ధరించక పోవటం, అతివేగం, ట్రిపుల్ రైడింగ్, డ్రంక్ అండ్ డ్రైవింగ్, మైనర్లు వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. వాహనాలను నడుపుతూ మైనర్లు పట్టుబడితే వాహన యజమానిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటా మన్నారు. అతి వేగం, మద్యం మత్తులో వాహనాలు నడపరాదని, వాహనాలు నడిపేటప్పుడు మీ భద్రత, మీ కుటుంబ క్షేమం దృష్టిలో ఉంచుకొని సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని ఎస్పీ ప్రజలకు సూచించారు.

ట్రాఫిక్ నియమాలపై అంగాహన కల్పిస్తున్న పోలీసులు

40వ రోజు అంగన్‌వాడీల సమ్మె

ప్రజా సంఘాల సంఘీభావం • పలుచోట్ల రాస్తారోకోలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

న్యాయమైన డిమాండ్ల సాధనకు ఏపి అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఒంగోలు కలెక్టరేట్ వద్ద చేపట్టిన నిరవధిక సమ్మె 40వ రోజుకు చేరుకుంది. సమ్మె సందర్భంగా చేపట్టిన రిలే నిరాహార దీక్షలలో మద్దిపాడు ప్రాజెక్ట్‌కు చెందిన అంగన్‌వాడీలు కూర్చొన్నారు. సమ్మెకు అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదర అన్నపూర్ణ అధ్యక్షత వహించారు. దీక్షలను సమగ్ర శిక్ష కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల ఫెడరేషన్ జెఎసి జిల్లా ప్రధాన కార్యదర్శి యు కళ్యాణి, ఉపాధ్యక్షుడు మహేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కళ్యాణి మాట్లాడుతూ అంగన్‌వాడీ సమ్మె పట్ల ప్రభుత్వం మొండి వైఖరితో ఉందని, 40 రోజులుగా 1,06,000 మంది మహిళలు సమ్మె చేస్తుంటే ప్రభుత్వం టెర్మినేషన్ అని బెదిరించడం శోచనీయమని విమర్శించారు. ఈ టెర్మినేషన్ ఆర్డర్‌కు భయపడాల్సిన పని లేదని, తమకు కూడా టెర్మినేషన్ ఆర్డర్ ఇచ్చారని అన్నారు. అంగన్‌వాడీలను తొలగించే అధికారం ప్రభుత్వానికి లేదన్నారు. అంగన్వాడీల సమ్మెకు తాము మద్దతు తెలియజేస్తున్నామన్నారు. జెఎసి ఉపాధ్యక్షులు మహేష్ మాట్లాడుతూ అంగన్‌వాడీ అక్కా చెల్లెమ్మల పోరాటం భవిష్యత్తు కార్మికులకు ఆదర్శమని అన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ జిల్లా నాయకులు కెవి సుబ్బమ్మ, ప్రశాంతి, ఎమీమా, నిర్మల, జ్యోతి, అంగన్‌వాడీ పాల్గొన్నారు.

మార్కాపురం: సిఎం జగన్ ఇచ్చిన హామీ అమలు చేయాలని కోరుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు, ప్రజా సంఘాల నాయకులు శనివారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట రాస్తారోకో చేపట్టారు. పట్టణ ఎస్ఐ పి కోటేశ్వరరావు అక్కడకు చేరుకొని రాస్తారోకో విరమించాలని కోరారు. దీంతో ఆందోళనకారులకు పోలీసుల మధ్య తోపులాట జరిగింది. సిఐటియు, ఎఐటియుసి నాయకులు పి రూబెన్, గుమ్మా బాలనాగయ్య, తురగా ఏడుకొండలు, అందె నాసరయ్య, షేక్ ఖాశిం తదితరులను అరెస్ట్ చేసేందుకు ప్రయత్నించారు. అంగన్‌వాడీ మహిళలు అడ్డుకోవడంతో ఆ ప్రయత్నం ఆగింది. ఆందోళనలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాళ్లు లక్ష్మి, రమాదేవి, చైతన్య, ఆశాబి, రేణుక తదితరులు పాల్గొన్నారు.

పామూరు: అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించి ఎస్మా చట్టాన్ని రద్దు చేయాలని సిఐటియు జిల్లా నాయకుడు సయ్యద్ హనీఫ్ డిమాండ్ చేశారు. అంగన్వాడీ చేపట్టిన సమ్మెలో భాగంగా శనివారం అంగన్వాడీలు పామూరులో చేపట్టిన రాస్తారోకోను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కొమ్ములపాటి మాల్యాద్రి, షేక్ అల్లాబక్ష, సాహెబ్ అల్లాబక్ష, ఐద్వా నాయకురాలు ఖాదర్ నిషా, మదారమ్మ, రమీజా, ఆవాజ్ మండల కార్యదర్శి ఎస్‌డి గౌస్ బాషా, సివిల్ సప్లై ముఠా నాయకులు పి శ్రీను, సాంబయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సిహెచ్ వెంకటేశ్వర్లు, పుల్లయ్య, జెవివి నాయకులు, కె శంకర్, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

యర్రగొండపాలెం: ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని, ముఖ్యమంత్రి స్వయంగా చర్చలు జరపాలని శనివారం యర్రగొండపాలెం పట్టణంలోని అంబేద్కర్ బొమ్మ సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించారు. వాహనాలు రోడ్డుకు ఇరువైపులా నిలిచిపోయాయి. ప్రజా సంఘాల నాయకులు రోడ్డుపైనే బైఠాయించారు. అంగన్‌వాడీలకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి డికెఎం రఫి, సిపిఎం నాయకులు షేక్ అమీర్‌బాషా, సిపిఐ నాయకులు శ్రీనివాస్, రైతు సంఘం నాయకులు రామయ్య, ఆశా వర్కర్ యూనియన్ జిల్లా నాయకురాలు వెంకట రమణతో పాటు అంగన్‌వాడీ నాయకురాళ్లు మల్లేశ్వరి, పి సుభాషి, ఎ నాగ మల్లేశ్వరి, అరుణ కుమారి, సుజాత, రోజా, సుబ్బులు, సిహెచ్ సునీత, అరుణ, కె జయమ్మ, ఏ నాగరాజుకుమారి, సుబ్బులు, తదితరులు పాల్గొన్నారు.

పిసిపల్లి: అంగన్‌వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ శనివారం ఉదయం పీసీపల్లి సెంటర్లో సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ కంటే వెయ్యి రూపాయలు అదనంగా ఇస్తానన్న హామీని వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు

పామూరులో అంగన్‌వాడీల రాస్తారోకో.. మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్

ఎన్ లక్ష్మణరావు, జి ప్రేమ్‌కుమార్, గుంటగని పిచ్చయ్య, ఎల్ఐసి ఏజెంట్ యూనియన్ నాయకులు మీనిగ మధుసూదన్‌రావు, హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు చొప్పరపు బ్రహ్మయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గుంటగాని యాకోబు, బడుగు జనార్దన్, మధు తదితరులు మాట్లాడారు. ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి, అంగన్‌వాడీల పట్ల చిన్నచూపు చూడకుండా వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించి వారికి వేతనాలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

హనుమంతునిపాడు: రాష్ట్రవ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో జరుగుతున్న న్యాయ పోరాటాన్ని బలపరుస్తూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో హనుమంతునిపాడు మండల కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు మాట్లాడారు. అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షులు ఎక్కంటి రాధమ్మ, సిఐటియు నాయకులు రాయల మాలకొండయ్య, సిఐటియు మండల అధ్యక్షులు వెంకటేశ్వరరెడ్డి మాట్లాడారు. ఫీల్డ్ అసిస్టెంట్లు యూనియన్ నాయకులు జీవన్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రాములు, రైతు సంఘం నాయకులు రమణారెడ్డి, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు సరస్వతి, లలితమ్మ, సుధారాణి, సుజాత, పద్మజ, నారాయణమ్మ, దమ్ము పద్మ పాల్గొన్నారు.

సంతనూతలపాడు: అంగన్వాడీ కార్మికుల వేతనాలను పెంచాలని, వారి డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ గత 40 రోజులుగా చేస్తున్న అంగన్వాడీల సమ్మెకు మద్దతుగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్లో శనివారం రాస్తారోకో నిర్వహించారు. రాస్తారోకోని ఉద్దేశించి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నెరుసుల వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా కార్యదర్శి బంకా సుబ్బారావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు అబ్బూరి వెంకటేశ్వర్లు అన్నం వెంకట సుబ్బారావు సిఐటియు మండల కార్యదర్శి షేక్ మస్తాన్, నాయకులు తుళ్లూరి సుబ్బారావు, కృష్ణారెడ్డి, అన్నవరపు శేషారావు, ఈదర సుబ్బారావు, టి రాము, ఎం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పొదిలి: అంగన్వాడీలపై ఎస్మా చట్టాన్ని ఎత్తివేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో రాస్తారోకో నిర్వహించారు. అంగన్వాడీల సమ్మెపై ఎస్మా విధించి షోకాజ్ నోటీసులు జారీ చేయడంతో పాటు వారిని విధుల నుంచి తొలగించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్న వేళ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తీరును వ్యతిరేకిస్తూ పొదిలి ఎంపిడిఒ ఆఫీసు నుంచి ర్యాలీగా వచ్చి విశ్వనాథపురం సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించారు. నంద్యాల-ఒంగోలు ప్రధాన రహదారిపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) పొదిలి ప్రాజెక్టు అధ్యక్షురాలు యం శోభారాణి నాయకులు ఎస్ శారద, లక్ష్మీదేవి, వెంకటమ్మ, షమీమ్, యల్లమ్మ, సిఐటియు పొదిలి మండల కార్యదర్శి బి కోటేశ్వరరావు, ఏపి మున్సిపల్ వర్కర్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ పొదిలి నగర పంచాయతీ అధ్యక్ష కార్యదర్శులు కెవి నరసింహం, డి సుబ్బయ్య, ఆశావర్కర్ యూనియన్ కార్యదర్శి ఎం పద్మ, సివిల్ సప్లయిస్ హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు కె శేషయ్య, మధ్యాహ్న భోజన పథకం సంఘం నాయకులు వి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

కొండపి: రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అంగన్వాడీ సమస్యలను పరిష్కరించాలని కొండపి అంగన్వాడీ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం కొండపిలోని తహశీల్దారు కార్యాలయం ఎదుట టంగుటూరు రోడ్డులో అంగన్వాడీలు మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ తమ న్యాయమైన కోర్కెల గురించి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, కార్యకర్తలు, ఆయాలు, సిఐటియు నాయకులు జి వందనం పాల్గొన్నారు.

కొండపిలోని అంగన్వాడీలు చేస్తున్న సమ్మెకు మద్దతుగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కెజి మస్తాన్, సిఐటియు నాయకులు గడ్డం వందనం, ఐఎఫ్‌టియు నాయకులు చంద్రశేఖర్, కోటేశ్వరమ్మ, ఏఐటియూసి నాయకులు లక్ష్మి, సిఐటియూ అనుబంధం ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

చీమకుర్తి: అంగన్‌వాడీ వర్కర్స్ గత 40 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు పేర్కొన్నారు. శనివారం స్థానిక బస్టాండ్ సెంటర్‌లో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జరిగిన రాస్తారోకోలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం చర్చలు జరిపి వేతనాలు పెంచాలని కోరారు. సిఐటియు నాయకులు పూసపాటి వెంకటరావు మాట్లాడారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి వల్లాపల్లి ఆంజనేయులు, రైతుసంఘం మండల కార్యదర్శి కె చిన్నపురెడ్డి, కెవిపిఎస్ మండల కార్యదర్శి టి రామారావు, కౌలుసంఘం నాయకులు పులి ఓబులరెడ్డి, రైతు సంఘం నాయకులు కొల్లూరి వెంకటేశ్వర్లు, నాయకులు బి ఓబులేసు, శంకర్, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

దర్శి: అంగన్‌వాడీల వేతనాలు పెంచాలని 40వ రోజున సమ్మెలో భాగంగా స్థానిక గడియారస్తంభం సెంటర్లో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దఎత్తున ట్రాఫిక్ స్తంభించింది. శనివారం ఐసిడిఎస్ కార్యాలయం నుంచి ర్యాలీగా వెళ్లి గడియారస్తంభం సెంటర్లో మానవహారం నిర్వహించి రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా సిఐటియు, ప్రజా సంఘాల నాయకులు తాండవ రంగారావు, కోటంశెట్టి హనుమంతరావు, గర్నెపూడి ప్రేమ్‌కుమార్, అన్నవరపు వెంకటేశ్వర్లు మాట్లాడారు. ముఖ్యమంత్రి వేతనాలు పెంచాలన్నారు. ఈ రాస్తారోకోలో నాయకులు ఉప్పుటూరి నాగరాజు, నారాయణ, సందు వెంకటేశ్వర్లరావు, ఈమని నాగేశ్వరరావు, కాలేబాషా, అంగన్‌వాడీ నాయకులు తిరుపతమ్మ, అజిత, నాగమణి, బాలమ్మ, వెంకటరమణ, విశ్వవాణి, మల్లేశ్వరి, పార్వతిలు పాల్గొన్నారు.

నాగులుప్పలపాడు: అంగన్‌వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నాగులుప్పలపాడులో శనివారం రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా కౌలు రైతుసంఘం జిల్లా అధ్యక్షులు ఎస్‌కె మాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జె జయంతిబాబు, సిఐటియు నాయకులు జి బసవపున్నయ్య, భవన నిర్మాణ కార్మికుల యూనియన్ జిల్లా నాయకులు ఎన్ రామారావు, అంకమ్మ, కె శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సిఎస్ పురంరూరల్: అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని సిఐటియు సీనియర్ నాయకులు సన్నపురెడ్డి తిరుపతిరెడ్డి డిమాండ్ చేశారు. అంగన్వాడీలు చేస్తున్న సమ్మెలో భాగంగా మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలు శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద నుంచి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి బస్టాండ్ సెంటర్‌లో మానవహారం నిర్మించారు. ఈ సందర్భంగా సన్నపురెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు గుర్రం లక్ష్మయ్య, కెవిపిఎస్ మండల అధ్యక్షుడు బక్కా జేసురత్నం, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు పెద్దక్క, అనురాధ, వెంకట లక్ష్మమ్మ, నారాయణమ్మ మాధవి, అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు పాల్గొన్నారు.

కనిగిరి: కనిగిరి పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన సమ్మె శనివారం 41వ రోజుకు చేరింది. సమ్మెలో భాగంగా పట్టణంలోని ర్యాలీ నిర్వహించి పామూరు బస్టాండ్ సెంటర్లో రాస్తారోకో, మానవహారం చేపట్టి నిరసన తెలియజేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిసి కేశవరావు మాట్లాడారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు ఎస్ సుజాత, రాజేశ్వరి, సీత, మనో రంజిత, రామ సుబ్బులు, డివైఎఫ్ఐ నాయకులు నరేంద్ర, ఐద్వా నాయకులు పాల్గొన్నారు.

రహమతున్నీసాకు డాక్టరేట్ ప్రదానం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెంలోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో కామర్స్ అధ్యాపకురాలిగా పనిచేస్తున్న షేక్ రహమతున్నీసాకు శనివారం హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. ఆమె జీవిత బీమా కంపెనీల మార్కెటింగ్ వ్యూహాలపై ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ ఏ పాట్రిక్ పర్యవేక్షణలో పరిశోధన చేశారు. ఆమె పరిశోధించిన వివిధ పరిశోధన పత్రాలు పలు అంతర్జాతీయ జనరల్స్‌లో ప్రచురించారు. ఈ నేపథ్యంలో రహమతున్నీసాకు డాక్టరేట్ లభించడంతో ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి శ్రీధర్ నాయుడు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి ప్రదీప్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

పెద్దదోర్నాలలో ర్యాలీ నిర్వహిస్తున్న తాటిపర్తి

'తాటిపర్తి' ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

'సామాన్య కార్యకర్తనైన నేను జగనన్న ఆశయాల మేరకు యర్రగొండపాలెం నియోజకవర్గానికి సేవ చేసేందుకు వైసిపి అభ్యర్థిగా వచ్చాను, ఆశీర్వదించండి, ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తా' అని యర్రగొండపాలెం నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. శనివారం పెద్దదోర్నాలలోని శివసదన్‌లో కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈ ప్రాంత సమస్యలపై తనకు స్పష్టమైన అవగాహన ఉందని చెప్పారు. అందరినీ సమన్వయంతో కలుపుకొని వెళ్తానని హామీ ఇచ్చారు. పార్టీ నాయకులంతా కుటుంబ సభ్యుల్లా కలిసి మెలిసి పార్టీ విజయానికి కష్టపడి పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుమ్మా పద్మజ యల్లేష్, జడ్పిటిసి లతా చంద్రకాంత్, సర్పంచ్ చిత్తూరి హరిక, మండల కన్వీనర్ గంటా వెంకట రమణారెడ్డి, నాయకులు అబ్దుల్ మజీద్, ఆళ్ల ఆంజనేయ రెడ్డి, సింగారెడ్డి పోలిరెడ్డి, అమిరెడ్డి రామిరెడ్డి, జోగి వెంకట నారాయణ, వెన్నా కాశిరెడ్డి, గుండారెడ్డి రమణారెడ్డి, రసూల్‌తో పాటు సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

టిడిపితోనే బిసిల సంక్షేమం: ముత్తుముల

ప్రజాశక్తి-అర్ధవీడు: రాష్ట్రంలో బీసీల సంక్షేమం తెలుగుదేశం ప్రభుత్వంతోనే సాధ్యమని టీడీపీ గిద్దలూరు ఇన్‌ఛార్జి ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా అర్ధవీడు మండలం, మాగుటూరు గ్రామంలో పర్యటించిన అశోక్‌రెడ్డి ఇంటింటికీ తిరిగి టీడీపీ, జనసేన ఉమ్మడి మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు, మహిళలకు వివరించారు. జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక బీసీలకు చేసిన అన్యాయాలను ఖండిస్తూ యాచవరం గ్రామానికి చెందిన నాయీబ్రాహ్మణ సంఘం నాయకులు, మాగుటూరు గ్రామానికి చెందిన బీసీ నాయకులు వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఇరు గ్రామాలకు చెందిన బీసీ సోదరులకు టీడీపీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

వైసిపి సంతనూతలపాడు నియోజకవర్గ సమన్వయకర్తగా నియమితులైన రాష్ట్ర మంత్రి మేరుగ నాగార్జున పరిచయ కార్యక్రమంలో పాల్గొన్న జడ్‌పి ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

– ప్రజాశక్తి-చీమకుర్తి

సమావేశంలో రోషాగ్ని చిత్ర డైరెక్టర్ రాజవీరరాజు

నేడు 'రోషాగ్ని' చిత్రం విడుదల

ప్రజాశక్తి - అద్దంకి

తెలుగు రాష్ట్రాల్లో అన్ని సినిమా హాళ్ళలో నేటి ఆదివారం రోషాగ్ని సినిమా విడుదల అవుతుందని, ఈ సినిమాను ప్రేక్షకులు చూసి ఆదరించి తమను ప్రోత్సహించాలని రోషాగ్ని సినిమా నిర్మాత, డైరెక్టర్, ఫైట్ మాస్టర్ రాజ వీర రాజు ప్రేక్షకుల్ని కోరారు. సినిమా విడుదల అవుతున్న సందర్భంగా స్థానిక ఆర్ అండ్ బి బంగ్లాలో విలేకర్లతో మాట్లాడారు. మండలంలోని కొటికలపూడికి చెందిన తాను ఇక్కడ పుట్టి పెరిగి సినిమాపై మక్కువతో గత 25ఏళ్ల నుండి హైదరాబాద్‌లో స్థిర నివాసం ఉంటున్నట్లు తెలిపారు. ఫైట్ మాస్టర్‌గా నిల దొక్కొని అవకాశాలు కోసం చూస్తున్న తరుణంలో మంచి కథ ఈ రోషాగ్ని సినిమాకు డైరెక్టర్‌గా నిర్మాతగా తీసినట్లు తెలిపారు. తెలుగు రాష్ట్రాలతో పాటు పట్టణంలోని సత్యనారాయణ కళా మందిర్‌లో ఆదివారం బెనిఫిట్ షో వేస్తున్నట్లు తెలిపారు. ఈ సినిమాలో వచ్చిన లాభాల్లో 70శాతం నిధులను క్యాన్సర్, వికలాంగులు, వృద్దులకు, అనాధలకు ఆర్థిక సాయం చేస్తున్నట్లు తెలిపారు.

ఆర్థిక సహాయం అందజేస్తున్న వైసిపి ఇన్‌ఛార్జి హనిమిరెడ్డి

హనిమిరెడ్డి పరామర్శ

ప్రజాశక్తి - బల్లికురవ రూరల్

మండలంలోని గుంటుపల్లి గ్రామంలో ఎస్సీ కాలనీకి చెందిన పాలపర్తి సౌభాగ్యమ్మ భౌతికకాయానికి వైసిపి ఇంఛార్జి పానెం హనిమిరెడ్డి శనివారం నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట ఎంపిపి బడుగు శ్రీలక్ష్మి, స్థానిక వైసిపి యువ నాయకులు మద్దినేని అశోక్, మాదాల శివన్నారాయణ పాల్గొన్నారు.

అన్నదానం చేస్తున్న రోటరీ ప్రతినిధులు బట్ట మోహనరావు

అన్నదానం మహాదానం

ప్రజాశక్తి - వేటపాలెం

మనిషి సంతృప్తి చెంది ఇక చాలు అనేది అన్నదానంలోనే జరుగుతుందని రాష్ట్ర పురోహిత పరిషత్ అధ్యక్షులు చల్లా రామారావు అన్నారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో జాండ్రపేటలోని భ్రమరాంబ సమేత నాగలింగేశ్వర స్వామి ఆలయంలో శనివారం అన్నదానంలో పాల్గొని మాట్లాడారు. రోటరీ క్లబ్ చేస్తున్న సేవాలను అభినందించారు. 60మందికి అన్నదానం చేశారు. రోటరీ క్లబ్ అధ్యక్షుడు బట్ట మోహనరావు ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి ఎవి సురేష్ బాబు, గుత్తి పరంజ్యోతి, రోహిణి కుమార్ పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి - పాదిలి

మండలంలోని మూగచింతల, కొండాయపాలెం, దొండలేరు పోలింగ్ బూతులను తహసీల్దార్ సిహెచ్ అశోక్ కుమార్ రెడ్డి, ఎస్ఐ వెంకట్ సైదులు శనివారం పరిశీలించారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేయవలిసిన మౌలికా వసతుల గురించి సూచనలు చేశారు.

నాణ్యమైన విద్యుత్ సరఫరాకు కృషి

ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి

ప్రజాశక్తి - వేటపాలెం

నాణ్యమైన విద్యుత్ అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి అన్నారు. మండలంలోని నూలుమిల్లు సెంటర్లోని విద్యుత్ సబ్ సషన్ నందు రూ.20లక్షలతో నిర్మించిన బిల్ట్ ఆపరేట్ ట్రాన్స్‌ఫర్ స్పెషల్ మెయింటెన్ షెడ్డును ఆయన ప్రారంభించారు. రైతులకు, వివిధ రకాల వాణిజ్య సముదాయాల పరిధిలో ఉండే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల రిపేర్లకు తక్షణ సౌకర్యం ఏర్పడుతుందని అన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కొత్తపేట పరిధిలోని విఆర్ఎస్ అండ్ వైఆర్ఎన్ కాలేజీ క్యాంపస్ నందు రూ.2కోట్లతో నూతనంగా నిర్మించిన 33/11 కెవి సబ్ స్టేషన్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో విద్యుత్ ఎస్ఇ కెవిజి సత్యనారాయణ, చైర్మన్ జంజనం శ్రీనివాస రరావు, డిఈ

సబ్‌స్టేషన్‌లో బిల్ట్ ఆపరేషన్ షెడ్డు ప్రారంభిస్తున్న బలరాం

థామస్ జానీ, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్స్ డిఈ టి గోపాలా వు, వేటపాలెం వైసిపి అధ్యక్షులు బొడ్డు సుబ్బారావు, రామన్నపేట సర్పంచ్ కందేటి రమణ, ఉప సర్పంచ్ దంతం సుబ్బారావు, వైస్ ప్రెసిడెంట్ జంగిలి రామారావు, వ్యవసాయ సలహా మండలి సభ్యులు పులి వెంకటేశ్వర్లు, లేళ్ళ శ్రీధర్, దంతం మాంతు, జిడుగు మస్తాన్, ఎడిఈలు శ్రీనివాసరావు, తోట శ్రీనివాసులు పాల్గొన్నారు.

అభివృద్ధిపై ప్రతిపక్షాలు నవ్వడం పరిపాటే..

ప్రజాశక్తి - బాపట్ల రూరల్

అభివృద్ధిపై ప్రతి పక్షాలు నవ్వడం పరిపాటేనని ఎమ్మెల్యే కోనా రఘుపతి అన్నారు. ఆయన మీడి యాతో శనివారం మాట్లాడారు. 2019 ఎన్నికలకు ముందు బాపట్ల జిల్లా తెస్తా అంటే నవ్వారని. 2020 లో బాపట్లకు మెడికల్ కళాశాల తెస్తా అంటే పగలబడి నవ్వారని, రోడ్ల విస్తరణ చేస్తుంటే అంత అవసరమా అంటూ వెకిలిగా నవ్వారని అన్నారు. రథం బజార్ విస్తరణ పనులు పూర్తికాకుండానే ఎజీ కాలేజీ రోడ్డు చేయమనండి చూద్దాం అన్నారని చెప్పారు. జిబిసి రోడ్డు విస్తరించమనండి చూద్దాం అంటూ సవాల్ చేసిన అన్నారు. ఇప్పుడు బాపట్లకు ఎయిర్పోర్ట్ తెస్తానని అంటున్నాను నవ్వండి. నవ్వుకోండి అంటూ మాట్లాడారు. ప్రతిపక్ష నేతల నవ్వుల వెనుక ఎంత వెంటకారం దాగున్నా తాను చేసే అభివృద్ధి చేస్తానని అన్నారు. ఇప్పుడు అభివృద్ధిని చూసి నవ్వేవోళ్లన్నీ మూత పడ్డాయని అన్నారు. కళ్ళ ఎదుట కనపడుతున్న అభివృద్ధి గురించి మాట్లాడాలని

సమావేశంలో ఎంఎల్ఎ కోన రఘుపతి

అన్నారు. అభినందించే మనసు లేని వారే అనవసర విమర్శలు, అర్థరహిత వ్యాఖ్యలు చేస్తారన్నారు. నవ్విన వారంతా నోరెళ్ల బెట్టుకొని సువిశాల సుందర బాపట్లను చూస్తున్నారని అన్నారు. జిల్లా కేంద్రం, మెడికల్ కళాశాల వచ్చాయని అన్నారు. పనులు జరుగుతున్నాయని అన్నారు. కేంద్రం నుండి గ్రీన్ సిగ్నల్ వచ్చి ఎయిర్పోర్ట్ కూడా మంజూరు కాబోతోందని అన్నారు. విజయవాడలో అంబేద్కర్ భారీ విగ్రహాన్ని గురించి పచ్చ మీడియా విషపు రాతలు రాయడం వెనుక టిడిపి అసూయ, చేతగాని తనం తేటతెల్లం అవుతుందని అన్నారు. అంబేద్కర్ విగ్రహం సామాజిక న్యాయానికి ప్రతీకగా నిలిపిన సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చిత్తశుద్ధిని, కర్తవ్యదీక్షను ప్రతి ఒక్కరూ గుర్తించాలని అన్నారు. ప్రకటనలకు పరిమితమైన టిడిపి నేతలకు ఎప్పటికీ అర్థం కాదని అన్నారు.

నవోదయ పరీక్షల పర్యవేక్షణ

ప్రజాశక్తి - అద్దంకి

ప్రకాశం ప్రభుత్వ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల్లో శనివారం జరిగిన నవోదయ ఎంట్రెన్స్ పరీక్షలను ఆర్‌జెడి వి సుబ్బారావు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం ప్రభుత్వ ఆధీనంలోని నవోదయ పాఠశాల్లో 2024 - 25 విద్యా సంవత్సరంకు 6వ తరగతిలో అడ్మిషన్ల కోసం జిల్లాలోని అద్దంకి, చీరాల, మార్టూరు, పర్చూరులో పరీక్షలు జరుగుతున్నాయని అన్నారు. పరీక్ష సమయంలో విద్యార్థులకు అన్ని మౌలిక వసతులు కల్పించడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు మెరుగైన విద్యను అభ్యసించడానికి సులభంగా పాఠ్యాంశాలు అర్థమయ్యే రీతిలో ప్రభుత్వం బై జూస్ యాప్ ద్వారా విద్యా అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులతో పాటు ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులు 93మందిని

విద్యార్థులతో మాట్లాడుతున్న ఆర్‌జెడి వి సుబ్బారావు

ఎంపిక చేసినట్లు తెలిపారు. ప్రకాశం జిల్లాలోని 280 పాఠశాలలు, 7 కాలేజీలను ఎంపిక చేసినట్లు తెలిపారు. టెక్నాలజీపై శిక్షణ ఇచ్చి త్వరలో ఒక్కొక్క పాఠశాలకు 2రోజుల చొప్పున విద్యార్థులకు అమలు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంఇఒలు గంగాధర్, సుధాకరరావు పాల్గొన్నారు.

భూహక్కు చట్టం రద్దు చేయాలి

ప్రజాశక్తి - బాపట్ల రూరల్

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన ఎపి భూ హక్కుల చట్టంను తక్షణమే రద్దు చేయాలని కోరుతూ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేస్తున్న రిలే నిరాహారదీక్షలు శనివారంకు 11వ రోజుకు చేరాయి. రిలే నిరాహారదీక్షల్లో మహిళా న్యాయవాది జి సువర్ణ నాగమోహిని, చొప్పకట్ల ఆంజనేయులు, ఎల్‌వి బ్రహ్మం, నిభానుపూడి శ్రీహరి ప్రకాష్ కూర్చున్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భీమా లీలాకృష్ణ, న్యాయవాదులు బండి రామమూర్తి నాయుడు, ఎస్ రవీంద్రబాబు, నాగలక్ష్మి, దుద్దుకూరి శ్రీరామమూర్తి, తాతా

భూ హక్కు చట్టం రద్దు చేయాలని న్యాయవాదుల దీక్షలు

వెంకటేశ్వరరావు, ఫిలిప్, బెజ్జం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సజ్జాను కలిసిన అమర్నాథ్

ప్రజాశక్తి - వేటపాలెం

టిడిపి సీనియర్ నాయకులు సజ్జ వెంకటేశ్వర్లును టిడిపి ఇన్చార్జి ఎంఎం కొండయ్య తనయుడు గౌరీ అమర్నాథ్ శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. రానున్న ఎన్నికల్లో తన తండ్రి ఎంఎం కొండయ్యకు పూర్తి మద్దతు తెలపాలని కోరారు. స్వయంగా సజ్జ వెంకటేశ్వర్లు ఇంటికి వెళ్లిన అమర్నాథ్‌ను శాలువా కప్పి సత్కరించారు. రానున్న ఎన్నికల్లో టిడిపి గెలుపునకు తన వంతు కృషి చేస్తానని వెంకటేశ్వరరావు తెలిపారు.

అమర్నాథ్‌కు సజ్జ సన్మానం

జనసేన సెంట్రల్ ఆంధ్ర

సభ్యునిగా గోరంట్ల

ప్రజాశక్తి - అద్దంకి

ఎన్నికల్లో జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ రాష్ట్ర వ్యాప్తంగా పాల్గొనే సభలు సజావుగా జరిగేందు కు జోనల్ కమిటీలు ఏర్పాటు చేశారు. అందులో భాగంగా నియోజకవర్గం నాయకులు గోరంట్ల సాయిను సెంట్రల్ ఆంధ్ర జోనల్ కమిటీ సభ్యునిగా నియమించినట్లు జనసేన కేంద్ర కార్యాలయం నుండి తెలిపారు. ఈ సందర్భంగా సాయి మాట్లాడుతూ జనసేన అధ్యక్షులు తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించినందుకు ధన్యవాదంలు తెలిపారు. పవన్ కళ్యాణ్ నిర్వహించే ఎన్నికల సభలు సజావు జరిగేలా చూస్తానని అన్నారు.

గోరంట్ల సాయి

సామాజిక తనిఖీ సభలో డిఆర్‌డిఎ పిడి అర్జునరావు

ఉపాధిహామీపై సామాజిక తనిఖీ

ప్రజాశక్తి - నిజాంపట్నం

ఉపాధిహామీ పథకంలో చేపట్టే పనులను పారదర్శకంగా నిర్వహించాలని, సిబ్బంది అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని డీఆర్‌డీఏ పీడీ అర్జునరావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయ అవరణలో ఉపాధి హామీ పనులపై మండల స్థాయి 15వ విడత సామాజిక తనిఖీ నిర్వహించారు. సభకు ఎంపీపీ మోపిదేవి విజయ నిర్మల హరనాథ్ బాబు అధ్యక్షత వహించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా చేసిన పనులపై సమగ్ర సామాజిక తనిఖీలో రికార్డులు పరిశీలించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో రూ.5కోట్లు విలువైన పనులు జరిగినట్లు తెలిపారు. వాటిలో అభియోగాల కింద రూ.4.50లక్షలు గుర్తించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎపీడీ సువార్త, డివిఓ శోభన్, ఎస్ఆర్ పి విజయభాస్కర్ పాల్గొన్నారు.

కార్యకర్తల సమావేశంలో మాజీ ఎంఎల్ఎ నారాయణరెడ్డి

ప్రతి ఇంటినీ సందర్శించాలి

ప్రజాశక్తి - పొదిలి

క్షేత్రస్థాయిలో బూత్, వార్డు కమిటీ సభ్యులు తమ పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను సరిచూసుకోవాలని మార్కాపురం మాజీ ఎంఎల్ఏ కందుల నారాయణ రెడ్డి అన్నారు. పట్టణంలోని 6, 7, 8వార్డుల్లో బూత్, వార్డ్ కమిటీ సభ్యులతో శనివారం సమావేశమయ్యారు. రాబోయే ఎన్నికలకు ఈ రెండు నెలలు చాలా కీలకమన్నారు. ప్రతి ఒక్కరూ తమ శక్తి మేర పనిచేసి టిడిపిని అధికారంలోకి తేవాలని కోరారు.

సెంట్రల్ లైటింగ్ ప్రారంభిస్తున్న మోపిదేవి వెంకటరమణ

సెంట్రల్ లైటింగ్ ప్రారంభం

ప్రజాశక్తి - రేపల్లె

పట్టణంలోని 9వ వార్డులో రూ.20లక్షల నిధులతో అన్నిహంగులతో రూపుద్దిద్దుకున్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పార్కును, ఓల్డ్ టౌన్లో రూ.18లక్షలతో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగును శనివారం రాత్రి రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు, వైసిపి ఇన్‌ఛార్జి డాక్టర్ ఈవూరు గణేష్ ప్రారంభించారు. పని ఒత్తిడితో విసిగిపోయిన పెద్దలకు, వినోదం కోరుకునే చిన్నారులకు పార్కులు ఎంతగానో అహ్లాదాన్ని అందిస్తాయన్నారు. ఓల్డ్‌టౌన్లో సుదీర్ఘకాలంగా ప్రజలు, ప్రయాణికులు ఎదుర్కొంటున్న రహదారి సమస్య, రహదారిని విస్తరించి నిర్మించి శాశ్వత పరిష్కారం చూపామన్నారు. నేడు సెంట్రల్ లైటింగును ఏర్పాటు చేసిన ఓల్డ్ టౌన్లో వెలుగులు నింపి న్యూటౌన్‌గా రూపుదిద్దుతున్నామని అన్నారు. శిలాఫలకాన్ని ఆవిష్కరించి పార్కును ప్రారంభించారు. పార్కులో ఏర్పాటు చేసిన ఆక్వేరియం, పౌంటెన్, చెట్ల ఆకృతిలో ఉన్న జిరాఫీ, ఏనుగు, మొక్కలను పరిలించారు. కార్యక్రమంలో వుడా ఛైర్మన్ దేవినేని మల్లికార్జునరావు, వైసిపి నాయకులు గడ్డం రాధాకృష్ణమూర్తి పాల్గొన్నారు.

క్రీడాకారులకు బహుమతులు ఇస్తున్న కమిషనర్ జోసెఫ్

ఆటలతో జీవితంలో ఉత్సాహం

ప్రజాశక్తి - పొదిలి

ఆటలు విద్యార్థులు, ఉద్యోగుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తాయని నగర పంచాయతీ కమిషనర్ డానియల్ జోసెఫ్ అన్నారు. స్థానిక ప్రభుత్వ బాలుర పాఠశాల ఆవరణలో శనివారం ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీల ముగింపు సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి క్రీడా స్ఫూర్తితో ఉన్న విద్యార్థులకు భవిష్యత్తులో ఎంతో ఉన్నత స్థాయికి చేరుస్తాయన్నారు. విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఎంఇఒ ఎం శ్రీనివాస్‌రెడ్డి, నాగలక్ష్మి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం తారవాణి, బాలర ఉన్నత పాఠశాల హెచ్ఎం కరిమూన్ బి, బివి రెడ్డి, పీడీలు షకీలా, అరుంధతి ప్రసాద్, కసుమూర్, ఉమా స్టీఫెన్, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

రైతునేత వెంకట్రామయ్య

దుగ్గిరాల శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజీలో జరిగిన అగ్ని ప్రమాదంలో నష్టపోయిన పసుపు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వేములపల్లి వెంకటరామయ్య డిమాండ్ చేశారు. అగ్ని ప్రమాద పరిస్థితిని శనివారం ఆయన పరిశీలించారు. రైతులు పండించిన పసుపు పంటను దుగ్గిరాల కోల్డ్ స్టోరేజీలో కొల్లూరు, భట్టిప్రోలు మండలాల రైతులు అధిక శాతం నిలువ చేసుకున్నారని తెలిపారు. అధిక ధర వస్తుందనే దృక్పథంతో ఉండగా అగ్నిప్రమాదం జరిగి తీవ్రంగా నష్టపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. రూ.70కోట్లకు పైగా నష్టం వాటిల్లిందని తెలిపారు. వీరందరినీ ప్రభుత్వం విచారించి దెబ్బతిన్న రైతులను గుర్తించి తగిన నష్టపరిహారం అందించాలని కోరారు. నిర్లక్ష్యం వహిస్తే రైతులందరినీ సమయత్త పరిచి ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కె రామస్వామి, వెంకటేశ్వరరావు, రవీంద్ర పాల్గొన్నారు.

విఓఎ చేతివాటం..రూ.25 లక్షలు గోల్‌మాల్

• బాధితుల ఆందోళనతో కేసు నమోదు • తెరవెనక సూత్రధారులు ఎవరు?

ప్రజాశక్తి - నాగులుప్పలపాడు

విఓఎ చేతివాటం ప్రదర్శించి రూ.25లక్షలు స్వాహాకు పాల్పడిన సంఘటన మండలంలోని ఒమ్మెవరం గ్రామంలో వెలుగు చూసింది. చైతన్య గ్రూపు సభ్యురాలును విఓఎగా నియమించారు. అప్పటి నుండి రుణాలు, పొదుపు డబ్బులు బ్యాంకుకు చెల్లిస్తూ వచ్చింది. సంవత్సరం క్రితం ఇదే మాదిరిగా ఆమె పరిధిలోని గ్రూపులకు స్త్రీ నిధి రుణాలు ఇప్పించింది. వాటిని గ్రూపు సభ్యులు చెల్లిస్తున్నారు. ఈనేపథ్యంలో ఈనెల 18న వెలుగు సిసి కవిత గ్రామానికి వచ్చి మేడా సుచరిత, నక్కల పిచ్చమ్మ, భీమవరపు గోవిందమ్మ, సునీత, గండు రేణుక తదితరులు ఒక్కరిపేరున రూ.75900చొప్పున మొత్తం రూ.379500 రుణం తీసుకున్నారని, తిరిగి చెల్లించలేదని తెలపడంతో విషయం వెలుగు చూసింది. దాంతో విఓఎ కోట అనితను నిలదీశారు. తను వాడుకున్నట్లు, తనే కడతానని తెలిపింది. మరో కొన్ని గ్రూపులకు సంబంధించి స్త్రీ నిధి రుణాలు దుర్వినియోగం అయ్యాయి. ప్రస్తుత వివరాల ప్రకారం తీగలాగితే డొంక అంతా కదిలినట్లు మొత్తం రూ.25లక్షల వరకు తేలింది. స్త్రీ నిధి నుండి డ్వాక్రా గ్రూపు సభ్యుల పేరు మీద గ్రామైఖ్య సంఘం ద్వారా జమచేస్తారు. కాని వారి అవసరం లేకపోతే తిరిగి గ్రామైఖ్య సంఘంకు జమ చేస్తారు. ఆ విధంగా జమైన సొమ్మును గ్రూపు సభ్యులకు తెలియకుండా స్వాహాచేసింది. వినాయక గ్రూపుకు సంబంధించిన నార్నె ఆదిలక్ష్మి, కొమ్మలపాటి అంజమ్మ, లక్ష్మీరమాదేవి తదితర పేర్లమీద రూ.4.12లక్షలు, వీరబ్రహ్మేంద్ర స్వామి గ్రూపుకు సంబంధించి కోట పద్మావతి, మాధవి, అంజలికి సంబంధించి రూ.1.50లక్షలు, శ్రీ ఆంజనేయ గ్రూపుకు సంబంధించి వీర్ల లలితకు సంబంధించి రూ.లక్ష, పొదుపు

ఆందోళన చేస్తున్న మోసపోయిన డ్వాక్రా మహిళలు

డబ్బులు రూ.73వేలు, భీమవరపు నాగమణి కుసంబంధించి రూ.75వేలు, ప్రసన్న పేరుతో రూ.25వేలు, మొత్తం రూ.2.73లక్షలు, సరస్వతి గ్రూపు సంబంధించి పిట్టు గోవిందమ్మ, భీమవరపు లక్ష్మి, వెంకటరత్నం, గండు వెంకటరమణ, మాణిక్యం పేరున రూ.3.50లక్షలు, చైతన్య గ్రూపుకు సంబంధించి పోకూరి సునీత, అత్తులూరి కోటేశ్వరమ్మ, కె అర్చన పేరున రూ.3లక్షలు, కోట అన్నపూర్ణమ్మ, పిన్నింటి వెంకటరత్నం, అంజనాదేవి, సీతాలక్ష్మి, నాగలక్ష్మి, శాంతకుమారి, అంజలి తదితరుల పేరు మీద రూ.6లక్షలు రుణాలు తీసుకొని మోసం చేసింది. మొత్తం రూ.25లక్షల వరకు తేలింది. దీంతో పాటు మరికొన్ని గ్రూపులవారిని మోసం చేసినట్లు సమాచారం. దాంతో భాదితులు మాకు సంబంధం లేదంటూ పోలీస్ స్టేషన్ వద్ద ఆందోళన చేపట్టి పిర్యాదు చేసారు. ఈ సంఘటనపై శనివారం వెలుగు కార్యాలయం సిబ్బంది విచారణ చేపట్టారు.

తెర వెనక సూత్రదారులు ఎవరు?

ఇంత బారీ మొత్తంలో నిదులు స్వాహ కావడానికి తెరవెనక సూత్రదారులు ఎవరనేది చర్చ నీంశంగా మారింది. అధికారుల పాత్ర ఏమేర ఉందా లేదనేది చర్చించుకుంటున్నారు.

డాక్టర్ దద్దాలను గెలిపించుకుంటాం

ప్రజాశక్తి - కనిగిరి

పట్టణంలోని జడ్పిటిసి కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు శనివారం పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. పిడిసిసి బ్యాంక్ చైర్మన్ వైఎం ప్రసాదరెడ్డి, కనిగిరి జడ్పిటిసి మడతల కస్తూరిరెడ్డి, వెలిగండ్ల జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్మోహన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయమే శిరోధార్యమని అన్నారు. వైసిపి కనిగిరి ఇన్చార్జిగా నియమితులైన డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్‌ను భారీ మెజారిటీతో గెలిపించుకునేందుకు ఐక్యంగా కృషి చేస్తామని పేర్కొన్నారు. తమ పార్టీలో విభేదాలు ఏమీ లేవని అన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో వైసీపీ జెండా ఎగురు వేస్తామని తెలిపారు. ఇన్చార్జి నారాయణ యాదవ్ కనిగిరికి వచ్చిన వెంటనే ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్‌ను కలుస్తారని అన్నారు. ఆయన కూడా అధిష్టాన నిర్ణయాన్ని అర్థం చేసుకొని వైసిపి గెలుపుకు సహకరిస్తారన్నారు. వైసిపి నాయకులు రామన తిరుపతిరెడ్డి మాట్లాడుతూ మూడోసారి వెలిగండ్ల మండలానికి ఎమ్మెల్యే పదవి వరించే అవకాశం వచ్చిందని అన్నారు. పిసి పల్లి ఎంపీపీ

సమావేశంలో పిడిసిసిబి చైర్మన్ వైఎం ప్రసాదరెడ్డి

అత్తుల జపన్య మాట్లాడుతూ తమ మండలంలో అత్యధిక మెజారిటీ తీసుకువస్తామని పేర్కొన్నారు. త్వరలోనే కనిగిరి రానున్న ఇంచార్జ్ డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్‌కు ఘన స్వాగతం పలుకుతామని అన్నారు. చిన్నచిన్న విభేదాలు ఉంటే కుటుంబ సభ్యుల వలె సర్దుకుని విజయానికి కృషి చేస్తారన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, పిల్లి లక్ష్మీనారాయణరెడ్డి, కటికల వెంకటరత్నం, దద్దాల రాములు, పి సిద్ధారెడ్డి, పి సుబ్రహ్మణ్యం, కస్తూరెడ్డి, లక్కిరెడ్డి హనుమారెడ్డి, సర్పంచులు దమ్ము వెంకటయ్య, మూలే గోవిందరెడ్డి, డి నాగేంద్రరెడ్డి పాల్గొన్నారు.

రోటరీ సేవలు విస్తృతం చేయాలి

రోటరీ 3150 డిస్ట్రిక్ట్ గవర్నర్ శంకరరెడ్డి

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

రోటరీ సేవా కార్యక్రమాలు మరింత విస్తృతం చేయాలని రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ బూసిరెడ్డి శంకరరెడ్డి కోరారు. స్థానిక ఎఫర్ట్ కార్యాలయం ఆవరణలో రోటరీ సభ్యులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళా సాధికారత కోసం రోటరీ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ప్రతి సభ్యుడు మరో సభ్యుడిని రోటరీ కుటుంబంలోకి తీసుకు రావడంతో పాటు స్వయం ఉపాధి, స్వయం సంరక్షణ గురించి అవగాహన కల్పించాలని కోరారు. వృత్తి విద్య కోర్సులను నేర్పించాలని రోటరీ లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. రోటరీ అసిస్టెంట్ గవర్నర్ ఇంటూరి ఆంజనేయులు, అధ్యక్షులు తాళ్లూరి సాంబశివ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. మార్టూరు, ఇంకొల్లు మండల కేంద్రాలలో చెరువులో దిగి మంచినీరు తెచ్చుకోవడానికి మెట్లు, మొక్కలు నాటించడం, చెరువు కట్టలపై రూ.60లక్షలతో వాకింగ్ ట్రాక్‌లు నిర్మాణం చేయడానికి నిధులు మంజూరు

రక్తదాన శిబిరం ప్రారంభిస్తున్న రోటరీ గవర్నర్ శంకరరెడ్డి

చేయాలని రోటరీ అసిస్టెంట్ గవర్నర్ ఇంటూరి ఆంజనేయులు కోరారు. ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపిస్తే మంజూరు చేయిస్తానని ఆయన హామీ ఇచ్చారు. చెట్టు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జాష్టి మోహనరావు, మద్దుమాల కోటేశ్వరరావు, కోశాధికారి చెరుకూరి నాగేశ్వరరావు, రావి అంకమ్మ చౌదరి, చెన్నుపాటి బసవరాములు, కొర్రపాటి కాజారావు, ఈశ్వరప్రసాద్, పుచ్చకాయలు సుబ్బరామయ్య, కొర్రపాటి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న కరణం బలరాం

అధైర్యపడొద్దు.. అండగా ఉంటా..

ప్రజాశక్తి - చీరాల

మండలంలోని తోటవారిపాలెంలో విద్యుత్ షాక్‌తో మృతి చెందిన నాయనమ్మ, మనవరాలు కుటుంబాన్ని ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తి శనివారం పరామర్శించారు. తాను అండగా ఉంటానని అధైర్య పడవద్దని అన్నారు. గ్రామంలో ఒకే కుటుంబంలో నాయనమ్మ కోట్టమ్మ (78), మనవరాలు శ్రీనివాసులు(22) విద్యుత్ ప్రమాదంలో మృతి చెందటం బాధాకరం అన్నారు. కోటమ్మ, శ్రీనివాసులు కుటుంబానికి ప్రభుత్వం సాయం అందేలా అధికారులతో మాట్లాడి కుటుంబాన్ని ఆదుకుంటామని అన్నారు. ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటానని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఆయన వెంట విద్యుత్ శాఖ అధికారులు, పలువురు నాయకులు ఉన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న జడ్జి బి రూపశ్రీ

విద్యార్థులకు చట్టాలపై అవగాహన

ప్రజాశక్తి - నగరం

స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ మెమోరియల్ కళాశాల్లో పోలీస్ విభాగం, ఎన్ఎస్ఎస్ అండ్ రాజనీతి శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో జాతీయ న్యాయ సేవ అథారిటీ, జాతీయ మహిళా కమిషన్ ఆదేశానుసారం విద్యార్థులకు న్యాయ వ్యవస్థపై అవగాహన నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అనగాని హరికృష్ణ అధ్యక్షత వహించారు. న్యాయమూర్తులు బి రూపశ్రీ, ఎల్ జగదీష్ కుమార్, ఎస్ఎ డి రామకృష్ణ మాట్లాడారు. విద్యార్థులు న్యాయవ్యవస్థ పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు. విద్యార్థులకు ఫోక్సో చట్టం గురించి వివరించారు. విద్యార్థులు అనేక నేరాల్లో ఇరుక్కుని జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని అన్నారు. న్యాయ వ్యవస్థపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

పరామర్శిస్తున్న ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్

గొట్టిపాటి పరామర్శ

ప్రజాశక్తి - అద్దంకి

టిడిపి పాలనతోనే రాష్ట్ర ప్రజలకు భవిష్యత్తు ఉంటుందని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. పట్టణంలోని 1వ వార్డులో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి టిడిపి అధికారంలోకి వస్తే అమలుచేసే పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాశక్తి, అన్నదాత, యువగళం, బీసీలకు రక్షణ చట్టం, ఇంటింటికి రక్షిత మంచి నీటి పథకంతో పాటు పూర్ టు రిచ్ పథకాలు అమలుచేస్తామని అన్నారు.

భద్రతా మాసోత్సవాల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సంయుక్త కలెక్టర్ శ్రీధర్

రోడ్డుప్రమాదాలు అరికట్టాలి..

సంయుక్త కలెక్టర్ శ్రీధర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

రహదారుల ప్రమాదాలు అరికట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలని జిల్లా సంయుక్త కలెక్టర్ చామకూరి శ్రీధర్ తెలిపారు. 35వ జాతీయ రహదారుల భద్రతా మాసోత్సవాలకు సంబంధించి ప్రత్యేకంగా రూపొందించిన గోడ పత్రాలు, కరపత్రాలను కలెక్టరేట్‌లోని జెసి ఛాంబర్‌లో శనివారం ఆయన ఆవిష్కరించారు. జేసీ మాట్లాడుతూ ప్రమాదాల నియంత్రణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం అత్యంత ప్రమాదకరమన్నారు. మద్యం తాగి వాహనం నడపరాదని, రాష్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్ చేయరాదని, అతివేగం అత్యంత ప్రమాదకరమని పేర్కొన్నారు. పరిమితికి మించి ఆటోలలో ప్రయాణించరాదని, వాహనాలలో సీట్ బెల్ట్ ధరించి సురక్షితంగా గమ్యం చేరాలని కోరారు. ప్రమాదాల నివారణపై ప్రజలకు పలు సూచనలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. రహదారులపై ప్రమాదాలు జరిగితే గంటలోగా క్షతగాత్రులను సమీపంలోని వైద్యశాలకు స్వచ్ఛందంగా తరలించి ప్రజల ప్రాణాలు కాపాడాలన్నారు. జాగ్రత్తలపై అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నెల 20 నుంచి ఫిబ్రవరి 19వ తేదీ వరకు మహోత్సవాలు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో జిల్లా రోడ్డు రవాణా శాఖ అధికారి కె.చంద్రశేఖర్‌రెడ్డి, మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు డిబివి.రంగారావు, ఎన్.ప్రసన్న కుమారి, సహాయ మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు పి.అంకమ్మరావు, కిషోర్‌బాబు, ఏవో బి.ఉషా, రాజశేఖర్ పాల్గొన్నారు.

రైతాంగ ర్యాలీలను జయప్రదం చేయండి

ఎస్‌కెఎం జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు పిలుపు



మాట్లాడుతున్న చుండూరి రంగారావు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న రైతాంగ, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా గణతంత్ర దినోత్సవం రోజున అంబేద్కర్ విగ్రహానికి విజ్ఞాపన పత్రాలు, ట్రాక్టర్, మోటార్ సైకిల్ ర్యాలీలను జయప్రదం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు పిలుపునిచ్చారు. ఒంగోలు ఎల్‌బిజి భవన్‌లో కార్యక్రమ సన్నాహక సమావేశం శనివారం నిర్వహించారు. చుండూరి రంగారావు మాట్లాడుతూ రెండు పర్యాయాలు అబద్ధాలు చెప్పి కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఏర్పడిందని, మరోసారి అధికారంలోకి రావాలని చూస్తున్నారన్నారు. దేశ సంపదను కొద్దిమంది కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్న బిజెపిని రానున్న ఎన్నికలలో తరిమికొట్టడమే లక్ష్యంగా సంయుక్త కిసాన్ మోర్చా పనిచేస్తున్నట్లు చెప్పారు. కార్మికులను కలుపుకొని, ప్రజా సమస్యలే తమ సమస్యలుగా భావిస్తూ సుదీర్ఘ పోరాటానికి సన్నద్ధమైందన్నారు. తొమ్మిదేళ్ల కాలంలో 25 కోట్ల మంది భారతీయులు కరువు కోరల నుండి బయటపడ్డారంటూ నీతి అయోగ్ తన నివేదికలో పేర్కొనటం సిగ్గుపడాల్సిన విషయమన్నారు. మరోమారు మతాన్ని అడ్డుపెట్టుకొని బిజెపి అధికారాన్ని చేపట్టాలని చూస్తోందని, ప్రజలు ఐక్యంగా తిప్పి కొట్టాలన్నారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు మాట్లాడుతూ రాష్ట్రంలోని జగన్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ సూచనల ప్రకారం భూ హక్కు చట్టం తెచ్చిందన్నారు. రైతు ప్రయోజనాలకు నష్టం కలిగిస్తుందని, కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా ఉందన్నారు. ఈ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఏపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వీరారెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఆచార్య రంగా కిసాన్ సంస్థ జిల్లా ప్రధాన కార్యదర్శి చుంచు శేషయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రైవేట్ కంపెనీల ప్రయోజనాల కోసం విద్యుత్ సవరణ బిల్లును ప్రవేశపెట్టిందన్నారు. రైతులకు ఉచిత విద్యుత్ స్థానంలో మీటర్ల పెట్టి బిల్లులు వసూలు చేసేందుకు రంగం సిద్ధం చేసిందన్నారు మొత్తం దేశంలోని విద్యుత్ వినియోగదారులు 24 కోట్ల మందికి మీటర్లు ఏర్పాటుకు రంగం సిద్ధం చేసిందన్నారు. రూ.1.5 లక్షల కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధమైందన్నారు. ఈ బిల్లుపై రైతాంగం,పేద, మధ్యతరగతి ప్రజానీకంపై పెను భారం పడుతుందన్నారు. ఈ చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఏఐటియుసి జిల్లా నాయకులు పివిఆర్ చౌదరి, సిఐటియు జిల్లా కార్యదర్శి జి శ్రీనివాసులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వి బాలకోటయ్య, ఏపీ రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు లలిత కుమారి, ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి, ఏకేకేఎం ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భీమవరపు సుబ్బారావు పాల్గొని, ర్యాలీని విజయవంతం చేసేందుకు తర్వాత సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

అట్టహాసంగా 'దామచర్ల' జన్మదిన వేడుకలు

- ఒంగోలులో భారీ బైక్, కార్ల ర్యాలీ
- అడుగడుగునా జన నీరాజనం, భారీ గజమాలలతో సత్కారం
- శుభాకాంక్షలు తెలిపిన టిడిపి, జనసేన నేతలు, అభిమానులు
- 50 మందికి తోపుడు బండ్లు పంపిణీ

ఒంగోలులో భారీ బైక్ ర్యాలీ, కారుపై కూర్చొని ప్రజలకు అభివాదం చేస్తున్న దామచర్ల జనార్ధన్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు మాజీ శాసన సభ్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు, అభిమానులు ఒంగోలులో అట్టహాసంగా నిర్వహించారు. దామచర్ల నివాసం ఉండే బికె ఎన్‌క్లేవ్‌లో శుక్రవారం అర్ధరాత్రి అభిమానులు ఏర్పాటు చేసిన వేడుకల్లో దామచర్ల పాల్గొని కేక్ కట్ చేశారు. ఉదయం తూర్పునాయుడుపాలెం వెళ్లి తల్లిదండ్రుల ఆశీస్సులు తీసుకొని, వల్లూరమ్మ గుడిలో దామచర్ల ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నగరంలోని మినీ స్టేడియం నుండి భారీ బైక్, కారు ర్యాలీ నిర్వహించారు. కారుపై కూర్చొని అభిమానులకు దామచర్ల విక్టరీ సింబల్‌తో అభివాదం చేస్తూ ర్యాలీలో ముందుకు సాగారు. మినీ స్టేడియం నుండి ప్రకాశం భవనం మీదగా కోర్ట్ సెంటర్, బైపాస్ రోడ్, కర్నూల్ రోడ్డు మీదగా ఒంగోలు అసెంబ్లీ కార్యాలయం (ఎన్టీఆర్ భవన్)కు ర్యాలీ చేరుకుంది. ఈ ర్యాలీలో యువత, తెలుగు మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. పార్టీ కార్యాలయంలో నగరంలోని టిడిపి కార్పొరేటర్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ కేకును దామచర్ల కట్ చేశారు.

50 తోపుడు బండ్లు పంపిణీ

ఈ సందర్భంగా సుమారు 50 మంది పేదల మహిళలకు డిజె ట్రస్ట్ ద్వారా ఆయన సతీమణి నాగసత్యలతతో కలిసి తోపుడు బండ్లు పంపిణీ చేశారు. అనంతరం పార్టీ కార్యాలయంలో టిడిపి ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, పార్టీ ముఖ్య నేతలు, జనసేన నేతలు, వీరమహిళలు, తెలుగు మహిళలు అభిమానులు దామచర్లకు పుష్పగుచ్చాలు, పూలమాలలు అందజేసి దామచర్లకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో టిడిపి జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీ, కందుకూరు ఇన్‌చార్జి ఇంటూరు నాగేశ్వరరావు, కోటపాటి జనార్ధన్, శ్రీ హర్షిణి విద్యా సంస్థల అధినేత గోరంట్ల రవికుమార్, పమిడి రమేష్, మంత్రి శ్రీనివాసరావు, కార్పొరేటర్లు దాచర్ల వెంకట రమణయ్య, అంబూరు శ్రీనివాసరావు, మస్తానమ్మ, వర్డ్స్ వర్త్, తిప్పరమల్లి రవితేజ, వేమూరు అశ్విని, 37వ డివిజన్ నాయకులు మేడికొండ మోహనరావు, పిఎల్‌ఆర్ స్టోన్ క్రషర్స్ పంగులూరి శ్రీకాంత్ బాబు, టిడిపి జిల్లా నాయకులు బండారు మదన్, ఒంగోలు నియోజకవర్గ తెలుగు మహిళ కార్యదర్శి షేక్ ఆరిఫా, నాయకులు షేక్ ఇస్మాయిల్, ఏఎంసి మాజీ ఛైర్మన్ కామేపల్లి శ్రీనివాసరావు, టిడిపి సీనియర్ నాయకులు కమ్మ వెంకటేశ్వర్లు, టిడిపి ఒంగోలు మండల పార్టీ అధ్యక్షులు నలమోతు బాలగంగాధర్, రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి పోలవరపు వెంకటరామయ్య, టిడిపి ఒంగోలు నగర అధ్యక్షులు కొఠారి నాగేశ్వరరావు, ఒంగోలు పార్లమెంట్ మీడియా కో ఆర్డినేటర్ బెజవాడ మురళీకష్ణ, మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ కఫిల్ బాషా, మాజీ కౌన్సిలర్ జూటూరి కృష్ణ, ఒంగోలు పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.వెంకటేశ్వరరెడ్డి ఉన్నారు.

పొదిలి: దామచర్ల జనార్ధన్ జన్మదిన వేడుకలను పొదిలిలో స్థానిక రాష్ట్ర టిడిపి కార్యదర్శి గునుపూడి భాస్కర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రథం రోడ్‌లోని గునుపూడి భాస్కర్ స్వగృహంలో జరిగిన కార్యక్రమంలో భారీ కేక్ కట్ చేశారు. అనంతరం నగర పంచాయతీ మహిళా కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కాటూరి వెంకటనారాయణరావు(పెద్ద బాబు), యర్రంరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, సామంతపూడి నాగేశ్వరరావు, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్(పండు) పాల్గొన్నారు.



కుటుంబసభ్యులతో కలిసి పూజలు చేస్తున్న దామచర్ల

దామచర్లకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే, ఇన్‌ఛార్జులు

ఆగని పోరు



తమ డిమాండ్ల సాధన కోసం అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మె 41వ రోజుకు చేరుకుంది. అంగన్‌వాడీలు చేస్తున్న విన్నపాలను పెడచెవిన పెట్టిన రాష్ట్ర ప్రభుత్వం వారిపై ఎస్మా చట్టాన్ని ప్రయోగించినా వారు తమ పోరాటాన్ని పలు రూపాల్లో కొనసాగిస్తున్నారు. రాస్తారోకోలు, కలెక్టరేట్ల ముందు భైఠాయింపు, ఐసిడిఎస్ కార్యాలయాల ముందు నిరసనలు, సంక్రాంతి పండుగ రోజుల్లో కూడా ముగ్గులతో తమ నిరసనలను తెలియజేశారు. తమ నెల వేతనాల్లో కోత పెట్టినా, పోలీసుల ద్వారా తమను భయభ్రాంతులను చేయాలని చూసినా అంగన్‌వాడీలు ఎక్కడా తగ్గడం లేదు. 41 రోజులుగా శాంతియుతంగా సమ్మె చేస్తున్న తమను ఎస్మా చట్టపరిధిలోకి తీసుకురావడమే కాక సమ్మె కాలానికి జీతాల్లో కోత విధించడం దుర్మార్గమని అంగన్ వాడీలు అంటున్నారు. అంగన్‌వాడీలకు రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, కార్మిక సంఘాలు తమ మద్దతును తెలియజేస్తూ అండగా నిలిచాయి.

ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రధాన రాజకీయ పార్టీలయిన వైసిపి, టిడిపిలు నియోజకవర్గ ఇన్‌ఛార్జులను ఖరారు చేస్తున్నాయి. బాపట్ల జిల్లాల్లో ఏ పార్టీ తరపున ఎవరు పోటీ చేయన్నారనే విషయమై.. కొంత స్పష్టత వచ్చింది. ప్రకాశం జిల్లాలోనూ అదే పరిస్థితి. మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి ఒంగోలు నుంచే పోటీ చేయనున్నట్లు సమాచారం. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డికి వైసిపి టిక్కెట్ వచ్చే అవకాశాలు లేనట్లేనని తెలుస్తోంది.

ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోలీసు అధికారులు జిల్లా సరిహద్దుల వద్ద, టోల్‌ప్లాజాల వద్ద గస్తీని విస్తృతం చేశారు. వాహనాలను తనిఖీ చేస్తున్నారు. ఈ తనిఖీల్లో బొల్లాపల్లి టోల్ ప్లాజా వద్ద భారీగా రూ.2.25 కోట్ల నగదు కారులో పట్టుబడటం సంచలనమైంది. ప్రొద్దుటూరు నుండి విజయవాడకు కారులో తరలిస్తున్న నగదును స్వాధీనం చేసుకున్న పోలీసులు సదరు నగదును ఆదాయపు పన్ను శాఖ అధికారులకు అప్పగించారు.

తుపాను అనంతరం వ్యవసాయశాఖ అధికారులు రూపొందించిన లెక్కల ప్రకారం జిల్లాలో 3,33,300 ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లింది. ఇందులో 1,98,535 ఎకరాల్లో వరిపైరుకు, 1,34,765 ఎకరాల్లో ఇతర పంటలకు నష్టం వాటిల్లింది. జిల్లాలో 1,84,488 మంది రైతులు పంట నష్టపోయారంటూ రూ.149 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ కోసం ప్రతిపాదనలు పంపారు. కానీ ఈ తరువాత తుది నివేదిక అంటూ సగానికి సగం కోత వేశారు. దీని ప్రకారం జిల్లాలో 1,17,960 ఎకరాల్లో వరి పంటకు, 25,452 ఎకరాల్లో ఇతర పంటలకు నష్టం వాటిల్లినట్లు తేల్చారు. 81,965 మంది రైతులు మాత్రమే రూ.91 కోట్ల మేర పంటను నష్టపోయినట్లు హెక్టారుకు రూ.15 వేలు వంతున లెక్కలు కట్టారు. అయితే రాష్ట్రప్రభుత్వం నుంచి ఈ కొద్ది మేర సాయం కూడా నేటికీ విడుదల కాలేదు. పంట నష్టపరిహారం త్వరితంగా విడుదల చేయాల్సి ఉంది.

- ప్రజాశక్తి, బాపట్ల జిల్లా